మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 08-04-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 178 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## నీటి ప్రాజెక్టుల ప్రగతిపై సీఎం జగన్ సమీక్ష

### పోలవరంతో పాటు ఇతర ప్రాజెక్టుల ప్రగతిపై చర్చ



అమరావతి: సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. పోలవరంతో పాటు ఇతర ప్రాధాన్య ప్రాజెక్టుల ప్రగతిపై చర్చించారు. కాఫర్ డ్యాంలో ఖాళీలను త్వరగా పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. స్పిల్ ఛానల్‌లో మట్టి, కాంక్రీట్ పనులను మరింత వేగవంతం చేయాలని తెలిపారు. నెల్లూరు, సంగం బ్యారేజీలను మే నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.


డిసెంబర్ నాటికి వెలిగొండ రెండో టన్నెల్ పూర్తవుతుందన్నఅధికారులు.. వంశధారలో ఫేజ్-2, స్టేజ్ -2 పనులు జులై నాటికి పూర్తి చేస్తామన్నారు. నేరడి బ్యారేజీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు.

ఒడిశాతో ఉన్న సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న సీఎం.. నిర్దేశించు కున్న లక్ష్యంలోగా ప్రాజెక్ట్‌లను పూర్తి చేసి అందు బాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు.

## కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా తితిదే కీలక నిర్ణయం

తిరుమల: కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా తితిదే కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 12 నుంచి శ్రీవారి టైమ్ స్లాట్ సర్వదర్శన టోకెన్ల జారీని పూర్తిగా నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం సాయంత్రం తితిదే ఓ ప్రకటన విడుదల చేసింది. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, విష్ణు నివాసం వద్ద భక్తులకు సర్వదర్శనం టోకెన్లను జారీ చేస్తున్నారు. అయితే.. ఈ కౌంటర్ల క్యూలైన్ల వద్దకు భక్తులు గుంపులుగా చేరుతుండటంతో కరోనా వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని తితిదే భావించింది. ఈ నేపథ్యంలో భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా సర్వదర్శన టైమ్ స్లాట్ టోకెన్లను ఈనెల 11వ తేదీ సాయంత్రం వరకు మాత్రమే జారీ చేస్తామని తెలిపింది. 12వ తేదీ నుంచి పూర్తిగా నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. తదుపరి సర్వదర్శన టోకెన్ల జారీపై వివరాలను ముందుగానే తెలియజేస్తామని తెలిపింది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలు కొనసాగుతాయని తితిదే స్పష్టం చేసింది.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం.. మోదీ విజ్ఞప్తి



దిల్లీ: దేశ ప్రజలంతా కొవిడ్ నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని బుధవారం ప్రధాని నరేంశింద్ర మోదీ కోరారు. మరోసారి కరోనా ఉద్ధృతి తీవ్రమవుతోన్న తరుణంలో.. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన ట్విటర్ వేదికగా ఈ విజ్ఞప్తి చేశారు.

'ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం.. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలంతా ఆరోగ్యంగా జీవించ డానికి అహర్నిశలు సేవలందిస్తోన్న వారికి కృతజ్ఞతలు చెప్పుకోనే సందర్భం.

అలాగే ఆరోగ్య సంరక్షణ, పరిశోధనలో తోడ్పాటు అందిస్తూ మన నిబద్ధతను చాటుకునే రోజు. మాస్క్ ధరిస్తూ, క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడంతో పాటు ఇతర నిబంధనలను అనుసరిస్తూ కొవిడ్-19 పోరాటంపై దృష్టిపెడతాం' అని ప్రధాని వరస ట్వీట్లు చేశారు. రోగనిరోధకతను పెంచుకునేలా, ఆరోగ్యంగా జీవించేలా జీవనశైలిని మార్చుకోవాలని ప్రజలకు సూచించారు. దేశవాసులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఆయుష్మాన్ భారత్, పీఎం జనౌషధి వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఈ

## జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్




అమరావతి : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు హైకోర్టు డివిజన్ బెంచ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిషత్ ఎన్నికల నిర్వహణపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఎస్‌ఈసీ తరపున సీవీ మోహన్ రెడ్డి వాదనలు వినిపించగా, పిటిషనర్ వర్ల రామయ్య తరపున సీనియర్ న్యాయవాది వేదుల వెంకట రమణ, ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ సుబ్రమణ్యం వాదనలను వినిపించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై సింగిల్ బెంచ్ ఆదేశాలను డివిజన్ బెంచ్‌లో ఎస్‌ఈసీ సవాల్ చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి పిటిషన్‌ను హైకోర్టు పరిశీలనలోకి తీసుకుంది. పిటిషన్ వేసిన వర్ల రామయ్య ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి కాదని, వ్యక్తిగత హోదాలో వేసిన పిటిషన్‌ను సింగిల్ బెంచ్ కొట్టేసి ఉండాల్సిందని పేర్కొంది. నాలుగు వారాలు కోడ్ ఉండాలని నిబంధన లేదని ఎస్‌ఈసీ తెలిపింది. సుప్రీంకోర్టు ఏ సందర్భంలో ఆ ఉత్తర్వులు ఇచ్చిందో పరిగణనలోకి తీసుకోలని ఎస్‌ఈసీ పేర్కొంది. కోడ్ అమలుతో ప్రభుత్వ కార్యక్రమాలు ఆగిపోతాయని సుప్రీం వ్యాఖ్యానించింది. వీటిని పరిగణనలోకి తీసుకొని సింగిల్ బెంచ్ ఉత్తర్వులు కొట్టేయాలని ఎస్‌ఈసీ కోరింది.

## ఆరోగ్య మంత్రి కీలక ప్రకటన



ముంబై: ఒకవైపు దేశంలో కరోనా వైరస్ కేసులు రికార్డు స్థాయిలో నమోదవుతూ వణుకు పుట్టిస్తున్నాయి. ప్రధానంగా మహారాష్ట్రలో కరోనా ఉధృతి ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. మరోవైపు రాష్ట్ర ఆరోగ్య మంత్రి రాజేష్ తోపే కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో వ్యాక్సిన్లు అయిపోతున్నాయంటూ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుతం 14 లక్షల వ్యాక్సిన్ మోతాదులు ఉన్నాయని, ఇవి రాబోయే మూడు రోజులకు సరిపోతాయని వెల్లడించారు. దీనిపై కేంద్రానికి సమాచారం అందించామని, వారానికి 40 లక్షల టీకాలు కావాలని కేంద్రాన్ని కోరామని మంత్రి తెలిపారు.

కేంద్రం మాకు టీకాలు ఇవ్వడం లేదని చెప్పలేం గానీ, వ్యాక్సిన్ల పంపిణీ వేగం నెమ్మదిగా ఉందని వ్యాఖ్యానించారు. చాలా వ్యాక్సిన్ కేంద్రాలలో తగినంత వ్యాక్సిన్లు లేవు. వ్యాక్సిన్లు లేక ప్రజలను తిరిగి పంపించాల్సి వస్తోందన్నారు. 20-40 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి తప్పనిసరిగా ప్రాధాన్యతపై టీకాలు వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని రాజేష్ తోపే తెలిపారు.


ప్రస్తుతం రాష్ట్రంలో 12 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ ఉత్పత్తి అవుతోందని, ఏడు టన్నులకు పైగా ఆక్సిజన్ వినియోగిస్తున్నామని ఆరోగ్య మంత్రి చెప్పారు. దీంతోపాటు సమీప రాష్ట్రాల నుండి ఆక్సిజన్ సరఫరా చేయాలని కోరామనీ, అవసరమైతే, ఆక్సిజన్‌ను ఉపయోగించే పరిశ్రమలను మూసివేస్తాం కాని వైద్య ఆక్సిజన్ సరఫరాను ప్రభావితం కానివ్వమని టోప్ ప్రకటించారు.

మహారాష్ట్రలో ఇప్పటివరకు దాదాపు 82 లక్షల మందికి టీకాలు వేయగా, మహారాష్ట్రకు 1.06 కోట్ల మోతాదు

తరువాయి 2లో..

## కీలక వడ్డీరేట్లు మళ్లీ యథాతథం

### ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలు వెల్లడించిన ఆర్‌బీఐ



ముంబయి : కీలక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ప్రకటించింది.

దీంతో ప్రస్తుతం ఉన్న 4 శాతం రెపోరేటు, 3.3 శాతం రివర్స్ రెపోరేటు వరుసగా ఐదోసారి యథాతథంగా కొనసాగ నున్నాయి. 2021-22లో జీడీపీ వృద్ధి 10.5 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ ఆంచనా వేసింది. ఆర్‌బీఐ గవర్నరు శక్తికాంత దాస్ నేతృత్వంలోని పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) మూడు రోజుల సమావేశం సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. కమిటీ నిర్ణయాలను శక్తికాంతదాస్ బుధవారం ప్రకటించారు.

**సర్దుబాటు విధాన వైఖరికే మొగ్గు..**

కరోనా కేసుల సంఖ్య పెరుగుతుండటం, కొన్ని చోట్ల లాక్‌డౌన్ ఆంక్షల విధింపు నేపథ్యంలో ప్రస్తుతమున్న సర్దుబాటు విధాన వైఖరి కొనసాగింపునకే ఆర్‌బీఐ మొగ్గుచూపింది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి పరిమితం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆర్‌బీఐ నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో జరుగుతున్న మొదటి ద్రవ్యపరపతి విధాన సమీక్ష ఇది. ధరల స్థిరత్వం, వృద్ధి, ఆర్థిక స్థిరత్వం లాంటి అంశాలపై ఆర్‌బీఐ ప్రధానంగా దృష్టి సారించింది.

**ప్రథమార్థంలో 5.2 శాతం ద్రవ్యోల్బణం..**

తాజాగా మరోసారి పెరుగుతున్న కరోనా కేసులు ఆర్థిక వృద్ధి పునరుత్తేజంలో అస్థిరతను పెంచాయని శక్తికాంత దాస్ తెలిపారు.

మహమ్మారి వ్యాప్తిని కట్టడి చేస్తూ ఆర్థిక వ్యవస్థ రికవరీపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యవస్థలో సరిపడా ద్రవ్యలభ్యత ఉండేలా ఆర్‌బీఐ చర్యలు చేపడుతుందని తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో ద్రవ్యోల్బణం 5.2 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది.

మూడో త్రైమాసికం నాటికి

తరువాయి 2లో..

## కరోనా నియంత్రణకు పకడ్బందీ చర్యలు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్




విశాఖపట్నం : రాష్ట్రంలో కరోనా ను ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని చర్యలను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం ఆయన రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడుతూ కరోనా వ్యాక్సినేషన్ ను వేగవంతం చేయడమే కాకుండా ప్రజలందరిలో పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అమరావతి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, కమిషనర్ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

**కోవిడ్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు : జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్**

విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ జిల్లాలో వ్యాక్సినేషన్ ఈ రోజు 25 వేలకు చేరుకున్న దని ఈ సంఖ్యను ఇంకా పెంచేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 3 రోజుల్లో 14,500 నుండి 25 వేలకు వ్యాక్సినేషన్ పెంచినట్లు చెప్పారు. జిల్లా లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు, వైద్య అధికారులతో సమీక్షలు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన ప్రణాళికలను అమలు చేసుకుంటున్నామని వెల్లడించారు. జిల్లాలో కరోనా ఇతర పరీక్షలను కు సంబంధించి నిపుణులైన

తరువాయి 2లో..





# ఆరోగ్యమే మహా భాగ్యం



శ్రీకాకుళం : ఆరోగ్యమే మహా భాగ్యం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సి.చంద్ర నాయక్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జర్నలిస్టు కుటుంబాలకు జెమ్స్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరాన్ని బుధ వారం శ్రీకాకుళంలో జెమ్స్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించింది. ఈ వైద్య శిబిరాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారి చంద్ర నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమయానుసారం వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యం విషయాలు తెలుసుకోవడం ఉత్తమమని ఆయన పేర్కొన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా వ్యాధులు సంక్రమిస్తున్నాయని, అవయవాల పనితీరు మారుతుందని ఆయన చెప్పారు. జీవన శైలిలో మార్పులు కారణంగా సంభవిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. వాతావరణ కాలుష్యం, జీవనశైలి, ఆహారపు అలవాట్లు తదితర విషయాలు మూలంగా ఆరోగ్యం శ్రద్ధ అవసరమని చెప్పారు. రాగోలు జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడాన్ని ఆయన అభినందించారు. జర్నలిస్టులు నిత్యం తమ వృత్తిలో ఒత్తిడికి గురి అవుతారని అటువంటి వర్గానికి వైద్య పరీక్షలు అత్యావశ్యమని చెప్పారు. వైద్య శిబిరంలో విలువైన వైద్య పరీక్షలు ఉచితంగా అందించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. గుండెకు సంబందించిన 2డి ఎకో, ఈసీజీ, వివిధ రకాలైన రక్త పరీక్షలు, కంటి పరీక్షలు చేయడం మంచి పరిణామమని తెలిపారు. జెమ్స్ సహాయ ఆర్.ఎం.ఓ డా.డి.ప్రవీణ్ మాట్లాడుతూ ఆసుపత్రి సామాజిక బాధ్యత క్రింద నిత్యం విధి నిర్వహణలో తలమునకలై ఉండే జర్నలిస్టులకు ఉచితంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసామన్నారు. శిబిరంలో గుండె, కిడ్నీ, ఎముకలు, గ్యాస్ట్రో వ్యాధులు, స్త్రీ మరియు ప్రసూతి, కంటి తదితర విభాగాల ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొన్నారని తెలిపారు.

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యల కోసం ప్రతి ఏడాది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. జర్నలిస్టుల ఆరోగ్యం జెమ్స్ హాస్పిటల్ కనీస బాధ్యతగా భావిస్తూ అందరికి అందుబాటులో జెమ్స్ అర్బన్ హెల్త్ సెంటర్ లో ఏర్పాటు చేసామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి లోచర్ల రమేష్, జెమ్స్ వైద్యులు డాక్టర్ విజయ్, మేనేజర్లు పెదబాబు, రామ్మోహన్, జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు శాశపు జోగినాయుడు, కొంక్యాన వేణుగోపాల్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బరేల్ గ్రౌండ్ అధునీకరణకు చర్యలు



కంచరపాలెం : హిందూ , ముస్లిం బరేల్ గ్రౌండ్ ( శ్మశాన వాటిక ) అధునీకరణకు చర్యలు చేపట్టనున్నట్లు జీవీఎంసీ 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ పెర్కొన్నారు . ఈమేరకు వార్డు పరిది జాకీర్ హుస్సేన్ నగర్ , ఎఫ్ .సి.ఐ కోలని , మర్రిపాలెం ప్రధాన రహదారి వద్ద నున్న శ్మశాన వాటికలను బుదవారం ఆయన సందర్శించారు. శ్మశాన వాటిక ల్లో సమస్యలను స్థానిక అసోషియేషన్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ నెల 9 వ తేదిన జరుగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించి సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్ నగర్ అద్యక్షులు మున్నా , వైసీపీ నాయకులు షేక్ బాబ్జి , నాజిమ్ అబ్బస్ , రామలక్ష్మి , హనుమంత్ , సదరం జ్ఞానేశ్ తదితరులు పాల్గున్నారు .

## వినియోగదారుల హక్కులపై పూర్తి స్థాయిలో పోరాడతాం

విశాఖపట్నం : వినియోగదారుల హక్కులపై పూర్తి స్థాయిలో పోరాడతామని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జాతీయ చైర్మన్ డాక్టర్ సాయిరమేష్ తెలిపారు. బుధవారం డాక్టర్ ఎమ్.నాగ మల్లేశ్వరి ని జాతీయ సమన్వయ కర్తగా నియమించి నియామకపత్రాలను అందచేశారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తమ సంస్థ కార్యాలయాలు న్నాయని,వినియోగదారులకు అన్నివిధాలా న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. జాతీయ సమన్వయకర్తగా నియమితులైన డాక్టర్ ఎమ్.నాగమల్లేశ్వరి మాట్లాడుతూ సంస్థ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా వినియోగ దారుల హక్కులకోసం పోరాడతానని హామీ ఇచ్చారు.

ఈ పదవికి ఎంపిక చేసిన జాతీయ చైర్మన్ డాక్టర్ సాయిరమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. వినియోగదారులకు అవగాహన కలిగేలా వివిధ కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. వినియోగదారుల్లో చైతన్యం వచ్చేలా కార్యక్రమాలు రూపిండిస్తానన్నారు. వినియోగ దారులను మోసంచేసి సంస్థలపై దృష్టిసారించి వారి అట కట్టిస్తామన్నారు. వినియోగ దారులందరూ కొన్న వస్తువులకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. వినియోగ దారులు ఏదైనా సమస్య ఎదురైనా 8019493415 నెంబర్ కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు.విశాఖలోని రీజినల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ దక్షిణభారత చైర్మన్ రామానుజ స్వామి,వైస్-చైర్మన్ కమల్ కుమార్,డివిషనల్ వైస్ చైర్మన్ అవినాష్,జాయింట్ సెక్రటరీ పృథ్వి,జాతీయ కమిటీ సభ్యులు శ్రీనివాస్,ఆదినారాయణ రాజు తదితరులు పాల్గొని జాతీయ సమన్వయకర్తగా నియమితులైన డాక్టర్ ఎమ్.నాగమల్లేశ్వరి కి అభినందనలు తెలిపారు.



*నిత్యం ప్రజల్లో తిరుగుతూ స్వతంత్ర అభ్యర్థిగా ఘన విజయం సాధించిన కందుల నాగరాజుకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. ఇప్పటికే ఎన్నో సంఘాలు నాగరాజును సన్మానాలు, సత్కారాలతో అభినందించారు. తాజాగా జీవీఎంసీ 32 వ వార్డ్ నాయీ బ్రహ్మణ సంఘం సభ్యులు మంగళవారం నాగరాజును ఘనంగా సత్కరించారు. పూలమాలలు,శాలువాలతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.సేవాతత్పరత కలిగిన నాగరాజువంటి వ్యక్తి తమ మధ్యన ఉండటం తమ అదృష్టమన్నారు. నాయీ బ్రహ్మణ సంఘం సభ్యులు పీ. అప్పారావు, ప్రసన్నకుమార్, కృష్ణ, శ్రీను, నరేష్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై నాగరాజుకు అభినందనలు తెలిపారు.*

## "జీతాలు వేయండి..మహాప్రభో"..

### ఘోషా ఆసుపత్రిలో..
### పారిశుద్ధ కార్మికుల.."ఆకలి కేకలు"..

విశాఖపట్నం : ప్రమాదకర కరోనా సమయంలోనూ.. ప్రాణాలకు తెగించి పని చేస్తుంటే.. జీతాలు కూడా ఇవ్వడం లేదని..

తీవ్ర వేదన ఐదు నెలలుగా జీతాల్లేక.. కుటుంబాలతో పస్తులు.. "జీతాలు చెల్లించండి మహా ప్రభో" అంటూ.. ప్రభుత్వ ఘోషా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు ఆకలి కేకలు పెడుతున్నారు. ఐదు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. ప్రభుత్వ ఘోషా ఆస్పత్రి ముంగిట ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ధర్నా కార్యక్రమం చేపట్టింది. ఐదు నెలలుగా జీతాలు లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని.. యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.డి. నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాదకర కరోనా పరిస్థితుల్లో కూడా ప్రాణాలకు తెగించి పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు కూడా ఇవ్వకపోవడంతో..వారు తీవ్ర నైరాశ్యంలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.చేతిలో పైసా లేకపోవడంతో.. కుటుంబాలతో పస్తులు ఉంటున్నారని విచారం వ్యక్తం చేశారు..

దిక్కుతోచని స్థితిలో.. పారిశుద్ధ్య కార్మికులు ఉంటే.. ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారికి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సీఆర్పీఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు నియామకం

### : రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం



విశాఖపట్నం: చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కో. కన్వీనర్లుగా విశాఖ నగర చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరంలోఎన్నో ఏళ్లుగా బాలల హక్కుల కోసం వారి పరిరక్షణకు సేవలందిస్తున్న డాక్టర్ ఎం.కళ్యాణి,పి.శేఖర్ లను ఫోరం కేంద్ర కమిటీ సూచన మేరకు రాష్ట్ర కో.కన్వీనర్లు గా నియమించినట్లు సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం తెలిపారు.

బుధవారం సీతమ్మ ధారలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులు,ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం,ఫోరం అనుబంధ ఎంవిఎఫ్ సంస్థ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ ల చేతులు మీదుగా నియామక పత్రాలు అందజేశారు . అనంతరం జరిగిన కార్యక్రమంలో జి.రాజేంద్ర ప్రసాద్, గొండు సీతారాం లు మాట్లాడుతూ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అధిక శాతం నియామకంతో పాటు ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల ఫోరం లను బలోపేతం చేసేందుకు ప్రణాళికా యుతంగా నియామకాలు చేపడుతున్నామని అన్నారు,బాలల హక్కుల పరిరక్షణ కు చిత్త శుద్ధితో పనిచేస్తున్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు ఫోరం కేంద్ర కమిటీ నిర్ణయం మేరకు ముందుకు వెళుతున్నామని అన్నారు.

అనంతరం రాష్ట్ర కో.కన్వీనర్లు గా నియమితులైన పి.శేఖర్ డాక్టర్ ఎం.కళ్యాణి లు మాట్లాడుతూ ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం నేతృత్వంలో బాలలకు నిర్విరామ సేవలు అందిస్తున్న ప్రస్తుత తరుణంలో తమ నియామకం అభినందనీయం అన్నారు,కృషి పట్టుదలతో మరిన్ని బాలల సేవలు అందిస్తూ ఫోరం నకు రాష్ట్ర వ్యాప్త పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శకుంతల,విశాఖ జిల్లా సైకాలజీ విభాగం కన్వీనర్ డాక్టర్ కె.జగ్గారావు,రూరల్ జిల్లా కన్వీనర్ బి.లవకుశ,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ప్రవీణ త్రినాధ్,ఎం వి ఎఫ్ పరవాడ ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ మల్లేసు తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## కీలక వడ్డీరేట్లు మళ్లీ యథాతథం

అది 4.4 శాతానికి పరిమితం కావొచ్చని అభిప్రాయ పడింది.

**రాష్ట్రాల చేబదుళ్ల పరిమితి పెంపు..**

ప్రభుత్వ రుణాలను క్రమబద్ధంగా నిర్వహించడానికి.. ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు ఆర్బీఐ కట్టుబడి ఉందని శక్తికాంత దాస్ తెలిపారు. దేశీయ ఆర్థిక సంస్థలపై అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ కుంగుబాటు ప్రభావాన్ని నిరోధించడానికి కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటామని పేర్కొన్నారు. 2021-22లో తాజా రుణాల కోసం నాబార్డ్, ఎన్హెచ్బీ, ఎస్ఐడీబీఐకి రూ.50 వేల కోట్ల అదనపు లిక్విడిటీ సౌకర్యాన్ని ఆర్బీఐ ప్రకటించింది. అలాగే రాష్ట్రాలకిచ్చే స్థూల చేబదుళ్ల(వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్) పరిమితిని రూ.47,010 కోట్లకు పెంచింది. ఇక కొవిడ్ సంక్షోభం నుంచి బయటపడేందుకు మధ్యంతర రూ.51,560 కోట్ల చేబదుళ్ల కాలపరిమితిని సెప్టెంబరు వరకు పొడిగించింది.

## కరోనా నియంత్రణకు పకడ్బందీ చర్యలు

సిబ్బంది అవసరం ఎంతైనా ఉందని దానికి తగినట్లుగా నియామకానికి ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరారు. విశాఖపట్నం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సూర్యనారాయణ, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మైథిలి పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం.. మోదీ విజ్ఞప్తి

సందర్భంగా గుర్తుచేశారు.

దేశంలో రెండు రోజుల వ్యవధిలోనే రెండుసార్లు లక్షకు పైగా కరోనా కొత్త కేసులు నమోదైన నేపథ్యంలో..ప్రజలకు ప్రధాని ఈ సూచనలు చేశారు. తాజాగా 1,15,736 మందికి కరోనా సోకగా, 630 మరణాలు సంభవించాయి.

## ఆరోగ్య మంత్రి కీలక ప్రకటన

లభించిందని, అందులో 88 లక్షల మోతాదులను వాడగా, వృధా మూడు శాతం వద్ద ఉందని మంగళవారం ఒక అధికారిక ప్రకటలో వెల్లడించిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో మంగళవారం రోజు 55,469 కరోనావైరస్ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 31,13,354 కు, మరణాలు 56,330 కు చేరుకున్నాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ముంబైలో కొత్తగా 10,040 కేసులు, 32 మరణాలు నమోదయ్యాయి.

## చిన్నారులకు నాణ్యమైన భోజన వసతి కల్పించాలి

*- నక్కవాని పాలెం ప్రైమరీ స్కూల్ ను సందర్శించిన కార్పొరేటర్ పద్మా రెడ్డి*



మద్దిలపాలెం : గ్రేటర్ విశాఖ 24 వ వార్డ్ కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి జివిఎంసి నక్కవానిపాలెం ప్రైమరీ స్కూల్ సందర్శించి, మధ్యాహ్నం భోజనం లో అనుసరించిన నాణ్యత, రుచి మరియు మెను గురించి ఎండిఎమ్ (MDM) తో మాట్లాడి పరిశీలించారు. మరియు పాఠశాల పిల్లలతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. అలాగే కాసేపు పిల్లతో మాట్లాడి భోజనం యొక్క నాణ్యత మరియు రుచి గురించి అడిగి తెలుసుకున్నారు.

తనిఖీ సమయంలో పాఠశాల హెచ్.ఎమ్. , టీచర్లు నక్కవా నిపాలెం వార్డ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ మరియు గ్రామ పెద్దలు కూడా ఉన్నారు.



## అవ్వా,తాతలు అందరికీ కోవిడ్ వ్యాక్సిన్ అందేలా చూడాలి

***- 46 వార్డు లో కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్ ను సందర్శించిన డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్***



విశాఖసిటీ : దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి తరిమికొట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుగా కరోనా బారిన పడకుండా ప్రజలకు కోవిడ్ వ్యాక్సిన్ తిసుకోనివచ్చింది అందులో భాగంగా కస్తురినగర్ సచివాలయం పరిది బుధవారం ఉత్తర నియోజకవర్గం 46 వార్డులో శాంతినగర్ అంగనవాడి కోవిడ్ వ్యాక్స్ సెంటర్ ను సందర్శించిన గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ అక్కడ ఉన్న 45 ఏళ్ళ పైబడి అవ్వా, తాతలకు ఈ వ్యాక్సిన్ అనేది కరోన బారిన పడకుండా ఉండటానికి ఎవరికి ఇబ్బంది లేకుండ వుండటానకీ రాష్ట్రప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది అందుకు ప్రతి ఒక్కరూ ఈ యొక్క కోవిడ్ వాక్సిన్ వేసుకునేలా సహకరించాలని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకొని విధంగా సహకరించి అక్కడ వున్నా కోవిడ్ వ్యాక్సిన్స్ సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో కోవిడ్ వ్యాక్సిన్ సెంటర్ సిబ్బంది ,డాక్టర్స్ ,ఏనేమ్స్ లక్ష్మి,మరియు ఆశా వర్కర్లు ,వార్డు సివో వరలక్ష్మి సచివాలయం సిబ్బంది అభీ , శిరీష , రమ్యశ్రీ , వంశీప్రశాంత్ ,, తరాలసిరావు, నాయడు, వాలెంటర్లు తదితరులు పాల్గొన్నారు

# గీతం అధ్యాపకుడికి రామలింగస్వామి ఫెలోషిప్



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ మరియు బయోఇన్ఫర్మేటిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌరవ్ హల్దార్‌కు భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం బయోటెక్నాలజీ శాఖ 2020-21 సంవత్సరానికి గాను "రామలింగస్వామి రీ-ఎంట్రీ ఫెలోషిప్"కు ఎంపిక చేసింది. ఇతర దేశాలలో శాస్త్ర, విజ్ఞాన పరిశోధనలలో రాణిస్తున్న ప్రవాస భారతీయ మేధావులను తిరిగి భారతదేశానికి రప్పించడంలో భాగంగా భారత ప్రభుత్వం ఈ "ఫెలోషిప్"ను ఏటా ప్రకటిస్తోంది. కాగా ఈ ఏడాది రామలింగస్వామి-రీఎంట్రీ ఫెలోషిప్‌కు ఎంపిక అయిన డాక్టర్ సౌరవ్ హల్దార్ వైరాలజీ మరియు మెంబ్రేన్ బయోఫిజిక్స్ పరిశోధనలలో పేరుపొందారు. ప్రపంచ ప్రఖ్యాత పరిశోధనా కేంద్రం సిసిఎంబి (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యూలర్ బయోలజీ లో పిహెచ్‌డి పూర్తి చేసిన డాక్టర్ హల్దార్ అమెరికాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో 6 సంవత్సరాల పాటు పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్‌గా పనిచేశారు. అనంతరం స్వీడన్‌లోని ఉప్‌సలా విశ్వవిద్యాలయంలో ఏడాది పాటు వైరాలజీ పరిశోధనలలో పాలుపంచుకున్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గత ఏడాది అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు.

డాక్టర్ సౌరవ్ హల్దార్ ను గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ జయశంకర్ వరియార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ ఎ.సుబ్రహ్మణ్యం, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు, బయోకెమిస్ట్రీ మరియు బయోఇన్ఫర్మేటిక్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ సిహెచ్.సురేఖ బుధవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

# వెంకటరామయ్య సేవలు నిరుపమానం

## - గీతం విసి శివరామకృష్ణ



సాగర్‌నగర్ : ఉన్నత విద్యారంగంపై లోతైన అవగాహన కలిగిన, గీతం సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శిగా మూడు దశాబ్దాల పాటు విశేష సేవలందించిన స్వర్గీయ సి.వెంకటరామయ్య సేవలు నిరుపమానమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. గీతం 40 సంవత్సరాల ప్రగతిలో స్వర్గీయ సి.వెంకటరామయ్య అందించిన సేవలను కొనియాడుతూ గీతం బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ తరుపున చేసిన తీర్మాన ప్రతిని, జ్ఞాపికను బుధవారం ఆయన కుంటుంబ సభ్యులకు వైస్ ఛాన్సలర్ అందజేశారు.

# హొటల్ ఆల్ఫా లో విజిలెన్స్ సోదాలు



విశాఖపట్నం : విశాఖ జగదాంబ కూడలి వద్ద నున్న హొటల్ ఆల్ఫా లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు బుదవారం ఆకస్మిక సోదాలు నిర్వహించారు. హొటల్ ఆల్ఫా లో నిల్వ ఉంచిన ఆహర పదార్ధాలు , వంటకాల్లో నాసిరకం నిత్యవసర వస్తువులను వినియోగిస్తున్నారన్న పిర్యాదులు అందుతుండటంతో హొటల్ ఆల్ఫా లో విక్రయిస్తున్న ఆహర పదార్ధాలకు తనిఖీ చేపట్టినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదనపు ఎస్పి జి.స్వరూపారాణి వెల్లడించారు అదేవిదంగా హొటల్ లో వినియోగిస్తున్న కిచెన్ " వంటగది " అనుమతులపై ఆరా తీసారు. అనుమానిత ఆహర పదార్ధాల శ్యాంపిల్స్ ను సేకరించిన విజిలెన్స్ అదికారులు వాటి నాణ్యతను పరీక్షించి నివేదిక అధారంగా చర్యలు చేపడుతామని విజిలెన్స్ అదికారులు పెర్కొన్నారు.

సోదాల్లో విజిలెన్స్ అదికారులతో పాటుగా ఆహర భద్రత అదికారులు పాల్గున్నారు .



# ప్రజల పన్నులతో నిర్మించే పరిశ్రమలను కాపాడుకుందాం!

## ఐటీ ప్రొఫైషినల్ జాతీయ కార్యదర్శి కిరణ్ చంద్ర పిలుపు




విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు ప్రజల సొమ్ముతో నిర్మించేవని, వాటిని ప్రవేట్ పరం కానివ్వకుండా అడ్డుకోవాలని ఐటీ ప్రొఫైషినల్ ఉద్యోగుల జాతీయ కార్యదర్శి కిరణ్ చంద్ర పిలుపునిచ్చారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 6వ రోజు నిరాహారదీక్ష లను ప్రారంభించారు. కిరణ్ మాట్లాడుతూ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే డబ్బులతో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్ కు అదనంగా రైతులు తమ భూములను తక్కువ ధరకు ప్రభుత్వానికి ఇచ్చారని తెలిపారు.

ప్రజలందరి ఆస్తులను ప్రభుత్వం అంబానికి, ఆధానిలకు కట్టబెడుతుందన్నారు. స్టీల్ ప్లాంట్ ఉండటం వల్ల ముఠా కలాసీలకు, బిల్డింగ్ కార్మికుల కు ఉపాధి పనులు దొరుకుతున్నాయి. వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం రావాలన్నా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటేనే సాధ్యం అవుతుందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ కు ప్రభుత్వ రంగ సంస్థలు పట్టు కొమ్మలు గా ఉన్నాయి కనుక ఈ సంస్థలు కాపాడుకోవాలి. అందుకు ఐటీ సెక్టార్ ఉద్యోగుల్లో కూడా విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. ఈ దీక్షలో ముఠా సిఐటియు జిల్లా కార్యదర్శి యమ్. సుబ్బారావు, ఎఐటీయుసి నాయకులు మన్మధరావు, బిల్డింగ్ వర్కర్స్ సిఐటియు కార్యదర్శి బి.వెంకటరావు, అధ్యక్షుడు శ్రీను, రాష్ట్ర నాయకులు అనసూయ, వి.నర్సింగ్ రావు, సీఐటీయూ నగర అధ్యక్షులు ఆర్.కె.యస్.వి.కుమార్, వై.రాజు తదితరులు పాల్గొన్నారు. గోపాలపట్నం వాకర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# ఎంవీపీలో 20న ఉజ్రాన్ ఆధ్వర్యంలో ఫ్యాషన్ షో

## దశల వారీగా అందరికీ. అవకాశా లు



విశాఖపట్నం : విశాఖ ఎంవీపీలో ఈ నెల20న ఉజ్రాన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో మెగాఫ్యాషన్ షో నిర్వహిస్తున్నారు ఈ సందర్భ ముగా బుధవారం ఇక్కడ ఆర్టీసీ కాంప్లెక్స్.. సమీపంలో ని ప్రైవేట్ షోరూములో జరిగిన కార్యక్రమానికి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిధిగా హాజరై ఫ్యాషన్ షో కు సంబదించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా శ్రీనుబాబు మాట్లాడుతూ 20న నిర్వహించే ఫ్యాషన్ షో కోసం అడిషన్ల నిర్వహిస్తారని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ఈవెంట్ మేనేజర్లు , ఏజెన్సీ లు ఇటువంటి ఆడిషన్స్ , షో లు నిర్వహించడం అభినందనియమన్నారు . యువత ఫ్యాషన్ వైపు అడుగులు వేస్తున్న తరుణంలో వారికీ చక్కటి వేదిక ను ఏర్పాటు చేసి నిర్దేశనం చేసి వారికీ అవకాశాలు కల్పించడం గొప్ప విషయం అన్నారు. యువత ప్రతిభాపాటవాలను ప్రదర్శిం చడానికి ఈ వేదిక దోహదపడుతుందన్నారు. నిర్వాహకుడు యంతాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నెల్లూరు, కర్నూలు , విజయవాడ,వరంగల్, హైదరాబాద్, వైజాగ్ ప్రాంతాల్లో ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు . యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. యువత తమలో వున్న ఫ్యాషన్ స్కిల్స్ , డిజైనర్ స్కిల్స్ ప్రదర్శించడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమం లో కోమలి, సుధాకర్, ఉమా సుధాకర్, సౌర్య, చాయ్ సుట్టా బార్ అధినేత శరత్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే కు వినతి



గాజువాక: వడ్లపూడి రైల్వే వోక్స్యాగన్ వర్క్ షాప్ లో స్థానికులు ఉపాధి కల్పించాలని కోరుతూ గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. 87వార్డ్ వైకాపా నాయకులు ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే నాగిరెడ్డి ని కలిసి సమస్య పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కల్పన తో పాటు ఉక్కు నిర్వాసితులకు బదిలీ చేసిన ఆర్ కార్డులను ఇప్పించాలని కోరామని తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి ఎంపీ కు ఫోన్ చేసి రైల్వే వోక్స్యాగన్ వడ్లపూడి సంబంధించిన అధికారులు స్థానికులకు ఉపాధి కల్పించాలని ఎంపీ గారితో మాట్లాడారు సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యేకి ఎంపీ హామీ ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే ఆర్ కార్డు కొరకు సంబంధించిన ఎస్ టి సి కి ఫోన్ చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రగడ వేణు బాబు, ముద్దపు దామోదర్ రావు, దుగ్గపు దానప్పలు, గాలి అనద్, గిరాడ అప్పన్న, ఎస్ ఈశ్వర్ రావు, దాసరి అప్పుడు, టీ నార్య నారావు, బుల్లెట్ రమణ, పి రాము, పి అప్పలరాజు తదితరలు పాల్గొన్నారు.

# గైల్ జి ఎం తో కార్పొరేటర్ అనూష భేటి



గాజువాక: నియోజకవర్గం పరిధి 68వ వార్డ్ వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి గుడివాడ అనూష గేయిల్ కంపెనీ జి ఎమ్ఎల్ సంజీవరావు ను మర్యాదపూర్వకంగా కలుసుకొని.. పుష్పగుచ్ఛం అందజేశారు. కార్పొరేటర్ గా గెలుపొందిన తరువాత వార్డ్ అభివృద్ధి పనులపై దృష్టి సాధించిన అనూష గేయిల్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులను వార్డ్ అభివృద్ధికి వచ్చేలా కృషి చేయాలని ఆమె అభ్యర్థించారు. దీని పై అధికారులతో చర్చించి తగిన విధంగా సహాయ పడతానని జి ఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుడి వాడ లతిష్ పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం ...



కంచరపాలెం : భర్తతో గొడవపడి వివాహిత ఇంట్లో నుండి వెళ్లిపోయిన ఘటన కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి కంచరపాలెం పోలీసు లు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. కంచరపాలెం గవర వీధి లో నివాసముంటున్న ఝన్సీ ( 25 ) భర్త ఎం .రామకృష్ణ బార్య భర్తలు బుదవారం గడవ పడ్డారు . దింతో మనస్థాపం చెందిన బార్య ఇంట్లో నుండి వెల్లిపోయింది . ఈ క్రమంలో చుటుప్రక్కల , బందువుల ఇళ్లలో వెతికిన ప్రయోజనం లేకపోవటంతో భర్త రామకృష్ణ బుదవారం కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసారు .పిర్యాదు స్వీకరించిన కంచరపాలెం పోలీసు లు దర్యాప్తు చేపట్టారు.

# 57 వార్డులో వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మెడికల్ క్యాంప్









కంచరపాలెం : విశాఖ పశ్చిమ నియోజకవర్గం స్థానిక 57 వ వార్డు పరిధి తుమ్మలపాలెం చైతన్య కల్చర్ రీడింగ్ రూమ్ (సీసీఆర్ ఆర్ ) ప్రాంగణంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు జేసీఐ విశాఖ మెట్రో అసోసియేషన్ ఆధ్వర్యంలో సురక్ష హాస్పిటల్ వారు డయాబెటిక్స్ (షుగర్ ) మెడికల్ క్యాంపు ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డుకార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ హాజరయ్యే మెడికల్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జేసీఐ విశాఖ మెట్రో అసోసియేషన్ వారు షుగర్,బిపి, గ్యాస్టిక్ జలుబు, దగ్గు,జ్వరం, వివిధ వ్యాధితో బాధపడుతున్న పేషెంట్లకు టెస్ట్ చేసి తగిన మందులు పంపిణీ చేయడం అనేది నిజంగా అది మా వార్డులో జరగడం చాలా ఆనందకరమైన విషయమని వారికి కృతజ్ఞత అభినందనలు తెలియ జేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో సురక్ష హాస్పిటల్ మల్టీ స్పెషలిస్ట్ డాక్టర్స్ డా, ప్రకాష్, డా, పర్వీన్(జేసీఆర్ టీ), శ్రీధర్ (జేసీఐ),సతీష్,లుసూ,రమ్య,జేసీ రఫీ,జేసీ సునీల్ రెడ్డి,జేసీ ప్రవీణ, 57వ వార్డు సానిటరీఇన్స్పెక్టర్ యం యస్ సత్యనారాయణ, కమ్యూనిటీ హాల్ ఇన్ ఛార్జ్ కె శ్రీనివాసరావు, గ్రామ సంఘ సభ్యులు, పాల్గొని సుమారు 375 మంది వివిధ వ్యాధిలతో బాధపడుతున్న నిరు పేద ప్రజలకు ఈ మెడికల్ క్యాంపు లో మందులు పంపిణీ అందజేయడం జరిగింది.

# కోవిడ్ వ్యాక్సిన్ వెయుంచు కున్న ఐ ఎం అహమ్మద్

విశాఖపట్నం : ప్రముఖ పర్యవరణవేత్త , న్యాయవాదీ, వెల్ఫర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఐ ఎం అహమ్మద్ స్థానిక చిన వాల్తేర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం కోవిడ్ వ్యాక్సిన్ వెయుంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఈ కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలని,వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల వ్యకిగత లక్షణాలు కాకుండా ఇతరులకు ఈ వ్యాధి సోకకుండా వుండే విదంగా ఉంటుందన్నారు.ప్రభుత్వం కూడా వ్యాక్సిన్ వెయుంచుకోవాలని తప్పనిసరి అని చట్టం చేయాలని, ఈ వ్యాక్సిన్ వెయుంచుకోలేని వారికి అపరాద రుసుం విధించేవిదంగా చర్యలు చేపట్టాలన్నారు. 138 కోట్ల ఉన్న భారత దేశ జనాభాలో ఈ కోవిడ్ మహొమ్మరి ని సంపూర్ణగా నిర్మూలించగలమని అన్నారు. ఈ కోవిడ్ మహొమ్మరి రెండోదశ చేరుకున్న తరుణంలో అందరికి ఈ వ్యాధి వ్యాపించి చాలా తక్కువ సమయంలో ప్రాణాలమీదకు కొనితెచ్చుకోనే విదంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ కూడా ప్రాణాలు కాపాడుకోవాలంటే ఈ కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.



# విజయభాను సంపాదకీయం

## శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ....

మన దేశం ఏ సమస్యల్లో చిక్కుకున్నా సామరస్యంతో, శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ ఏ దేశంపైనా దాడి చేయలేదని, చైనా వలె ఆకస్మిక దురాక్రమణలకు పాల్పడలేదని పీవీ అన్నారు. దేశ రక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చైనాతో యుద్ధం సమయంలో దేశ యువతనుద్దేశించి పీవీ నరసింహారావు రాసిన ప్రత్యేకం వ్యాసం ఇది.

గత పదిహేనేండ్లలో మన విదేశాంగ ఆంతరంగిక విధానాల్లో బింబప్రతిబింబ భావమెంత వరకు కనిపించింది? ప్రపంచ దేశాలన్నింటికీ శాంతిపాఠాలు చెప్పి మనం చిల్లర మల్లర ఆంతరంగిక వ్యవహారాల్లో అశాంతి మార్గాలను అవలంబించకూడదు. విశ్వమానవ సమైక్యతను, సమానత్వాన్ని ఉద్బోధించిన మనం అడుగడుగునా కుల, మత, వర్గ, వ్యక్తి ద్వేషాలకు అవకాశమివ్వకూడదు.

మన దేశం శాంతి కాముకదేశం. మన జాతి ఎన్నడూ ఒకరితో కయ్యానికి కాలు దువ్వలేదు. మరొక దేశంపైన దాడి చేయలేదు. ఒకరి భూభాగం పైన కన్ను వేయలేదు. విశ్వ మానవ సౌభ్రాతృత్వానికీ, శాంతియుత సహజీవనానికీ మనమే బాటలు వేశాం. ఎంత విషమ సమస్యనైనా సరే, సామరస్యం ద్వారా పరిష్కరించవచ్చునని విశ్వసించాం. ఆ విశ్వాసాన్ని పురస్కరించుకొని అనేక సమస్యల పరిష్కారంలో సముచిత పాత్ర నిర్వహిస్తూ వచ్చాం. ఇదే మన సిద్ధాంతం. ఇదే మన సంప్రదాయం.

కానీ కాలం తారుమారైంది. శాంతికాముకత్వమంటే బలహీనత అనీ, సామరస్య ప్రవృత్తి అంటే చేతగానితనమనీ, సహజీవన విధానమంటే నిష్క్రియత్వమనీ- మన పొరుగుదేశమైన చైనా పాలకులు అపార్థం చేసుకున్నారు. అవసరమున్నా లేకున్నా యుద్ధానికే అలవాటుపడ్డ వారైనందున శత్రుదేశమేదీ అనువుగా కనపడలేదని మిత్రదేశంపైనే బలమదాలను ప్రదర్శించబూనారు. ప్రపంచ చరిత్రలో ఇటీవల కనీవినీ ఎరుగని అమానుషత్వం, శఠత్వం, సామ్రా జ్య కాంక్ష వారివేనన్న శాశ్వత దుష్కీర్తిని సాధించు కున్నారు. అయితే చైనా సేనల ఆకస్మిక దురాక్రమణకు భారతదేశం మరింత కాకలు తీరిందే కానీ చలించలేదు, ఛిన్నాభిన్నం కాలేదు. దేశ చరిత్రలో ఎన్నడూలేని ఉత్సాహం, ఐక్యభావం, నవ చైతన్యం చైనా దండయాత్ర ఫలితంగా వెల్లివిరిశాయి. ఈ నవ చైతన్యాన్ని సంఘటితపరచడమే నేడు మన ప్రథమ కర్తవ్యం.

ఏ ఉద్యమమైనా యువజనుల ఉత్సాహంతోను, అనుభవజ్ఞుల సలహా సంప్రదింపులతోను ముందుకు సాగుతుంటుంది. కావున నేటి దురాక్రమణను ప్రతిఘటించే కార్యక్రమం కూడా ప్రజా ఉద్యమ స్వరూ పం దాల్చవలెనంటే యువకులే దానికి వెన్నెముకగా నిలువక తప్పదు. దేశ రక్షణ కార్యక్రమంలో యువకులు ఏం చేయాలో చెప్పాలంటే, ఇంతవరకు యువకులేం చేస్తూ వచ్చారో క్లుప్తంగా సమీక్షించడం అసంగతం కాదనుకుంటాను. స్వాతంత్ర్యాన్ని ఒకసారి సాధించామంటే చాలు, అది ఎల్లకాలం సుస్థిరంగా తనంత తానే ఉంటుందన్న భావం మన దేశంలో కనీసం పరోక్షంగానైనా ప్రబలిందని అంగీకరించాలి. స్వాతంత్ర్య సముపార్జనం సందర్భంలో అశేష త్యాగాలు చేసి అచంచల దీక్షను ప్రదర్శించిన దేశ సేవకులెందరో రంగం నుంచి రాలిపోవడమో, తప్పుకోవడమో జరిగింది. నేటి యువకుల్లో చాలామంది స్వతం త్ర వాతావరణంలోనే జన్మించినవారు, బుద్ధి తెలిసినవారు. స్వాతంత్ర్య ఫలితాలకై పరస్పరం పోటీలు పడుతున్న సందర్భంలోనే వారి చైతన్యం ప్రారంభమైంది. వారు మల్లెపూలలా కనిపించే బియ్యాన్ని మాత్రమే చూశారు. కానీ ఎన్నిసార్లు దున్నితే, ఎన్ని నెలలు కష్టపడితే, ఎన్ని వడగండ్లను సహిస్తే, ఎన్ని కొడవళ్ళతో కోస్తే, చివరికి ఎన్ని రోకండ్లతో దంచితే ఆ బియ్యం తయారయ్యాయో తెలుసుకుంటేనే కాని వాటి విలువ తెలియదు. కావున భారత స్వాతంత్ర్య సమర చరిత్రను సమగ్రంగా తెలుసుకొని కేవలం మేధాపరంగానే కాక భావనాత్మకంగా నాటి త్యాగపూరిత వాతావరణంలో తాదాత్మ్యం పొందడం నేటి యువకుల ప్రథమ కర్తవ్యమైయున్నది.

# 48వ వార్డు అభివృద్ధికి సహకరించండి

## - గ్రేటర్ మేయర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి శ్రేణులు




విశాఖసిటీ : విశాఖ ఉత్తర నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విష్ణుకుమార్ రాజు, జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు బుధవారం మేయర్ గొలగాని హరి వెంకట కుమారిని మర్యాదపూర్వకంగా కలిసిశారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు.

ఈసందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ విశాఖలో భారతీయ జనతా పార్టీ తరపున విశాఖ ఉత్తర నియోజకవర్గం 48 వ వార్డు కార్పొరేటర్ గా గెలుపొందిన గంకల కవిత అప్పారావు భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గా వ్యవహరిస్తారని పార్టీ తరపున నగర అభివృద్ధికి కృషి చేస్తారని వారికి సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర సీనియర్ నాయకులు సాగి కాశీ విశ్వనాథ రాజు, నగర ఉపాధ్యక్షులు సురేష్ బాబు , ధానేష్, శ్రావణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# 46.వ వార్డు లో వార్డు సమస్యలపై పోరుబాట

## - గ్రేటర్ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్

తాటి చెట్ల పాలెం : ఉత్తరనియోజకవర్గం 46 వ వార్డు పరిధి సంజీవయ్యకోలని లో కాలువులు , రక్షణకు చర్యలు , శానిటెషన్ సమస్యలు,వాటర్ కోరకు పైపూలైన్లు ,డ్రైనేజీ , కోండవాలు ప్రాంతలో మొట్లుమార్గం ,ఏర్పాటు చేయ్యలని గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ కు స్థానిక బుత్ కన్వినర్ స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. వేంటనే అ యొక్క సంఘటన స్థలానకి వచ్చి సంజీవయ్యకోలని అన్ని ప్రాంతాలల్లో ప్రతి విధిలలో పర్యటించారు ప్రాంతాలలో ఉన్న గెడ్డలకు రక్షణ గోడలు లేవు అని దీంతో వర్షలు కురిసే సమయంలో కాలువులు ఇరు పక్కల మట్టి కురుకు పోయి,మరియు డైనేజీ సమస్యలు ,,వాటర్ పైపులైన్లు ,శానిటేషన్ సమస్యలు, కోండవాలు ప్రాంతంలో మొట్లు మార్గం అదే విధంగా గెడ్డ భాగన్న రక్షణ గోడనిర్మించలని చేప్పారు పలు సమస్యలపై తీవ్ర ఇబ్బందులు పడుతున్నమని స్థానికులు వివరించారు అయన దృష్టికి తిసుకువచ్చారు.



స్థానిక సమస్యలపై వేంటనే స్పందించిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఎవరు ఇబ్బంది పడకుండా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీకార్పొరేటర్ సేనాపతీ అప్పారావు ,కె.చిన్నా ,ఎన్ ,ఈశ్వరరావు,దూర్గ భావని,శ్రీను,జాని,రవి,నాని,రెడ్డి టౌన్ ప్లానింగ్ జగదీష్ , ప్రసాద్ ,శానిటేషన్ డిపార్ట్మెంట్ రమేష్ ,రామరావు ,సచివాలయం సిబ్బంది , వాలంటిర్లు వార్డు ,ఆర్ పి లు కార్యకర్తలు ,స్థానిక ప్రజలు తదితరులు పాల్గోన్నారు

# కవి సమయం

## 'అభ్యుదయ కిరణం - గురువు'

మనిషిని ఆదివాసి నుండి
అనంత లోకాలపై ఆధిపత్యానికి
సోపానాలు వేస్తూ
మానవ మేథోసంపత్తును
ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న
ఒక వెలుగు కిరణం... గురువు
'విద్య ఒక తపస్సు
జీవితానికి అది... ఓ ఉషస్సు'
అన్న సూక్తిని నిజం చేస్తూ
అనుక్షణం శోధిస్తూ...
అనునిత్యం బోధిస్తూ...
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి
శిష్యోన్నతే గురుదక్షిణగా భావించి
దిశ నిర్దేశనంలో దిక్సూచియైన
దైవ స్వరూపుడు
మా గురువర్యులు

...కవితా రచన
ఆర్.శంకర్

# పంచాంగం

| మాసం : ద్వాదశి తె. 4.10 శతభిషం పూర్తి (24-0) వ.మ. 12.40ల 2.19 | గురువారం 08-04-2021 |
|---|---|

**మేషం** : ఆంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం** : బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభా సమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రలతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

**మిథునం** :మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి.

**కర్కాటకం** : కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

**సింహం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

**కన్య** : నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్య క్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

**తుల** : కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

**వృశ్చికం** : స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

**ధనుస్సు** : చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

**మకరం** :పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

**మీనం** : మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

# శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

## సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుబ్రహ్మణ్యేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్ర హ్మణ్య షష్టిరోజున వేకువ జామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్ర హ్మణ్యేశ్వరునికి సమర్పిం చడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగ లిపినది) తయా రుచేసి, కొబ్బరి కాయలు, అరటి పళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలు దేరుతారు. సుబ్ర హ్మణ్యేశ్వరుడు సర్పా కారుడు కావ డంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గు లతో అలం కరిస్తారు. అనంతరం, పాలు కోడి



గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ము తారు. అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు.

అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహాద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లి విరి యాలని మనసావాచా అందరూ పూజిస్తారు. పార్వతీ పరమేశ్వరుల ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నాయ ధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవ సేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజ లందుకునే దైవం కుమారస్వామి అని పురాణాలు చెబు తున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబు తున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫు టమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

# ఉచిత డయాబెటిక్ మెడికల్ క్యాంపు




గాజువాక: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గాజువాక నియోజకవర్గ పరిధి అగనంపూడిలో గల ఆశారాజ్ షైనింగ్ సొసైటీ, జే సి ఐ సంయుక్తంగా ఉచిత డైబెటిక్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది స్థానికులు పరీక్షలు చేయించుకున్నారు. సంస్థ డైరెక్టర్ పులగపూరి రాజు మాట్లాడుతూ. ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి అని సూచించారు. సంస్థ కార్యదర్శి పులగపూరి ఆశాలత మాట్లాడుతూ. ప్రస్తుత పరిస్థితుల దృశ్య అందరు ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకుంటే ఆరోగ్యం ఎలా ఉందొ తెలుస్తుంది, అలాగే సంస్థ ఇలాంటి అన్నో కార్యక్రమాలు చేయబోతుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జే సి ఐ వైజాగ్ స్టీల్ సిటీ ప్రెసిడెంట్ బిపక్ ప్రధాన్, జే సి సుబ్రట్, గవర సోమశేఖర్, లయన్స్ హనుమంత రావు, అలమండ శ్రీను, ఇల్లపు సాంబశివరావు,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారిని పొలిమేర




భీమునిపట్నం: శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ మహోత్సవాలలో భాగంగా బుధవారం తెల్లవారి ఐదుగంటలకు అమ్మవారి చదును పట్టు దగ్గర వున్న గరగను పొలిమేరకు చిన్నబజార్, కిటిన్ పేట, బ్యాంకు కాలనీ, కుమ్మరిపాలెం మీదుగా తీసుకొని వెళ్లి . చిన్న బజార్ లో ఉదయం నుంచి అమ్మవారికి పూజలు నిర్వహించి సాయంత్రం ఆరుగంటలకు భీమిలి పురవీదుల్లో మేళతాళాలతో ఊరేగించి రాత్రి చదును పట్టుకి తీసుకొని వచ్చారు ఇందులో ఆలయ పూజారి చౌదరి సత్యరాజు, వెంకటేష్ , ఉత్సవకమిటీ ప్రధాన కార్యదర్శి అప్పికొండ. అప్పలనాయుడు, కోశాధికారి ఎచ్చెర్ల హరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డిం గి దుర్గా రెడ్డి , కోఆర్డి నేటర్ కోండ్రు రామ.సూరప్పడు, అమ్మవారి భక్తులు. కె ముత్యాలరావు, వి కొండబాబు, అర్.నరిసింగ్, పి చంటీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎ పి ఐ సి సి భూములలో నిర్మించిన గోదాములు కూల్చివేత



గాజువాక: మండలంలోని మిందీ గ్రామంలో ఏపీఐఐసీ భూముల్లో నిర్మించిన గోదాములను అధికారులు బుధవారం కూల్చివేశారు. 18 ఏళ్ల కిందట ఈ గోదాములు నిర్మించారు. గోదాముల నిర్మాణం కోసం 24 వేల 294 చదరపు మీటర్లుస్థలం అదనంగా నిర్మించారని అధికారులు తెలిపారు. పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగిస్తున్న అధికారులు లోపలకు కార్మికులను, మీడియా ప్రతినిధులనుగాని అనుమతించలేదు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



లంకెలపాలెం: జాతీయ రహదారి లంకెలపాలెం దరి జి పి ఆర్ హౌసింగ్ లే అవుట్ వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముచ్చర్ల జగన్ (23) మృతి చెందాడు. స్థానికులు, పరవాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లంకెలపాలెం నుండి జిపిఆర్ వద్ద యూటర్న్ తీసుకుని బైక్ పై లంకెలపాలెం వైపు వెళు న్న జగన్ ను హైదరాబాద్ నుండి విశాఖ వైపు వేగంగా వస్తున్న కారు వెనుక నుండి బలంగా ఢీ కొట్టడంతో జగన్ అక్కడికక్కడే మృతిచెందాడు. చోడవరం మండలం లక్కవరం గ్రామానికి చెందిన జగన్ కొన్నాళ్ళ క్రితం తల్లిదండ్రులు మరణించారు. ఒంటరిగా ఉన్న జగన్ ను లంకెలపాలెం లో ఉన్న మేనమామ గంజి మహాలక్ష్మి తన వద్దకు తీసుకు వచ్చిన మూడు రోజులకే విగతజీవిగా మారడంతో బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సీఐ లక్ష్మి, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్వామివారి కళ్యాణరాట ముహూర్తం పాల్గొన్న సర్పంచ్ దేశంశెట్టి శంకరరావు



అచ్యుతాపురం : మండలంలో దుప్పితూరు గ్రామంలో బుధవారం పద్మశాలి చేనేత సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ భద్రావతి భావనాఋషి స్వామివారి కళ్యాణరాట ముహూర్తం కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశంశెట్టి శంకరరావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్వామివారి కళ్యాణరాట ముహూర్తం కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు . అనంతరం పద్మశాలి చేనేత సంఘం చైర్మన్ మాడెం నూకరత్నం ( సూరి అప్పారావు ) మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదిన స్వామివారి కళ్యాణ మహోత్సవం జరుపుటకు కులపెద్దలు , గ్రామ పెద్దలు నిర్ణయించారన్నారు .

### గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలం తామరం గొర్రెల మేకల సహకార సంఘం అధ్యక్షుడిగా పక్కుర్తి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు బూరుగుపాలెం పశువైద్యాధికారి డాక్టర్ చరణ్ తామరం గ్రామంలో గొర్రెల మేకల పెంపకం దారుల సహకార సంఘం కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘాలకు ప్రభుత్వం రాయితీపై మేకలు గొర్రెలను సరఫరా చేయడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# చత్తీస్గడ్ వీర జవాన్లకు సంతాపం



గాజువాక: ఇటీవల చత్తీస్గడ్ లో జవాన్లకు నక్సల్సు కి మద్య జరిగిన ఎదురు కాల్పుల్లో వీర మరణం పొందిన22 మంది జవానుల కు గాజువాక బీజేపీ శ్రేణులు సంతాపం తెలిపారు. గాజువాక లో నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ కర్ణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసింగరావు మాట్లాడుతూ వీరమరణం పొందిన వారిలో విజయనగరం జిల్లాకు చెందిన తెలుగు జవాను రౌతు.జగధీసు కూడా వున్నారని,వారందరి ఆత్మలకు శాంతి చేకూరాలని గాజువాక నియోజకవర్గ బీ.జే.పి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి. నరసింగరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరసపల్లి నూకరాజు యితర పార్టీ నాయకులు 2 నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటు న్నామని తెలిపారు. వారి కుటుంభ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి తెలియ పరుస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సిరసపల్లి .సత్యనారాయణ , సీనియర్ నాయకులు శశిదరన్ పిల్లై,రాష్ట్ర మహిళామోర్చా కార్యవర్గ సభ్యురాలు రోహిణి,కో కన్వీనర్ తులసీదాస్,ఒ.బి.సి మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి బొండా.యల్లాజీ , జిల్లా ఎస్.సి మోర్చా కార్యవర్గ సభ్యులు పేకేటి.పెంటయ్య,జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు వెన్నా.శ్రీరాంమూర్తి,71వ వార్డు అధ్యక్షులు పుష్పలత,86వ వార్డు ప్రదాన కార్యదర్శి కృష్ణంరాజు , జనసేన నాయకులు కంఠంరెడ్డి. మనోజ్, జనపరెడ్డి .సురేష్, కరణం.ప్రసాద్ ,శ్రీను , వాసు ,రవి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మపాల లో పారిశుద్ధ్యానికి పెద్దపీట



అనకాపల్లి : మేజర్ పంచాయతీ తుమ్మపాల లో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు పేర్కొన్నారు .ఈ మేరకు బుధవారం ఒకటో వార్డు లో వార్డు సభ్యులతో కలిసి పర్యటించారు . వీధుల్లో పేరుకుపోయిన చెత్తా చదారాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు చర్యలు చేపట్టారు. మురుగు కాలువల్లో చెత్త లను తీయించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మపాల లో పారిశుద్ధ్య ప్రధాన సమస్యగా ఉందని పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రతి వార్డు లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు .గ్రామస్తులు కూడా సహకరించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో శ్రీనివాస రావు ,వార్డు సభ్యులు రవ్వ గంగాభవాని, రవ్వ శ్రీను నడుపూరు ధర్మారావు ఈశ్వరరావు ,లోకేష్ ,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమరులైన జవానులకు ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థులు నివాళులు




అచ్యుతాపురం : స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ ఎన్ సి సి క్యాడెట్లు , ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఛత్తీస్ ఘడ్ కాల్పులలో అమరులైన వీరజవానులకు బుధవారం కళాశాలలో నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ , తులసి , మణికంఠ తదితరులు పాల్గొన్నారు .

# జానపద గీతాల పోస్టర్ ను ఆవిష్కరించిన డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ..



విశాఖపట్నం : ఎస్ ఎస్ ప్రొడక్షన్ నిర్మాణ సారధ్యములో పద్మ నివాస్ సమర్పణలో'' నా అత్తా కొడకా ''అనే జానపద గీతం పోస్టర్ ఆవిష్కరణ ను విశాఖ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ చేతులమీదుగా బుధవారం శాంతినగర్ అయన నివాసములో ఆవిష్కరించారు .ఈ సందర్భముగా జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ స్విచ్ వేస్తే తీగలోకి విద్యుత్ ప్రవహించినట్టు.. జానపద గీతాల పాట నరనరానా ఉత్తేజం నింపుతుందని అన్నారు. ఉత్తేజప్రసార వాగ్గేయకారుడు వంగపండు అకస్మాత్తుగా పాటను మనకొది లేసి వెళ్లిపోయారని .

ఇపుడాయన గురించి వలపోతలు, తలపోతలు, జేజేలు, ఆహాలు, ఓహోలు... అన్నన్నాలు... యేమలగాలు.. చ్చొచ్చోలు.. వినబడుతున్నాయి. కొందరు వంగపండు పాటలో వసంతకాల గానాన్ని వెదకపూనుకున్నారు. మరి కొందరు, వసంతకాల మేఘఘర్జనలు ఇపుడా పాటగానిలో గానీ, పాటలో గానీ లేవనీబీ ఏ ప్రజల కోసం ఆ పాట అంత శక్తివంతమయ్యిందో ఆ ప్రజలను వొదిలాక పాట శక్తిని కోల్పోయిందనీ పేర్కొన్నారు . రానున్న కాలంలో జానపద గీతాలు ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలనుజానపద గానాల రూపంలో పాడాలని నిర్వాహకులను జియ్యాని కోరారు .ఈ జానపద గీతాలకు గాను

సింగర్ స్ శిరీష వడ్లమాని, అసిరయ్య , సంగీతం లీలా శివ నిర్మాత ఎన్ వి శ్రీనివాసరావు రచయితాగా గిరిధర్ వ్యవహరిస్తున్నారు . తదనంతరము జానపద గీతాలు బృందం జియ్యాని శ్రీధర్ కు దుశ్శాలువతో సత్కరించి బారి గజమాలతో అభినందించారు . కార్యక్రములో సీరియల్ దర్శకుడు రాజా కిరణ్ ,రాణి నిర్వాహకులు మహిళలు పాల్గొన్నారు .

# గ్రామ వాలంటీర్ల రాజీనామాలు కలకలం



కొయ్యూరు : కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గ్రామ వాలంటర్లు ఒక్కసారిగా రాజీనామాలు చేయడం మండలంలో సంచలనం సృష్టించింది. మావోయిస్టుల ఇన్ఫార్మర్ల ముద్రవేసి పలు వేధిస్తున్నారంటూ 32 మంది వాలంటీర్లు విధులు నుండి తప్పుకున్నట్లు ఎంపిడిఒ మేరీరోజ్‌కు లేఖను అందజేశారు. మండలానికి అటవీ ప్రాంతమైన బూదరాల్ల పంచాయతీలో మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యం లేనప్పటికీ అక్కడ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడానికి కష్టతరమవుతుందని, కష్టపడి పనిచేస్తున్న తమను మావోయిస్టు ఇన్ఫార్మర్ నెపంతో ముద్ర వేసి పలు ప్రశ్నలతో వేదిస్తున్నారన్నారు. ఈ విషయం ఐటిడిఎ పిఒకు తెలిపామని ఆయన స్పందిస్తూ పోలీసు ఉన్నతాదికారులకు తెలియజేస్తానని చెప్పినప్పటికి అయినా న్యాయం జరగలేదని అందుకే తమ విధులకు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయమై మంప ఎస్సై సన్నిబాబును వివరణ కోరగా వాలంటీర్లను ప్రశ్నలతో వేధించడంలో వాస్తవం లేదన్నారు.

## బ్యాలెట్ బాక్సులతో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన సిబ్బంది




గొలుగొండ : ఎన్నికల నిర్వహణకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో బ్యాలెట్ బాక్సులతో పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తరలివెళ్లారు. మండలంలో 15 ఎంపిటిసి సెగ్మెంట్ల గాను 51 పోలింగ్ కేంద్రాల్లో 41 413 మంది ఓటు హక్కు వినియోగించు కొనున్నారు. 15 బస్సులు ద్వారా సిబ్బంది ఆయా సెగ్మెంట్లకు తరలి వెళు న్నారు. గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో ఐదు రుట్లు ఏర్పాటు చేసి మూడు జోన్లలో మొబైల్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ఇటు పోలీసు అధికారులు, మండల పరిషత్ అధికారులు సమిష్టిగా కృషి చేస్తున్నారు.

# పూలు సువాసనలకే కాదు... ఆరోగ్యాన్నీ ఇస్తాయి



పూలు కళ్లకు అందంగా కనిపిస్తాయి. పూలను చూస్తుంటే ఏదో తెలియని ఆనందం, ప్రశాంతత కలుగుతుంది. ఒక్కొక్క పూవుది ఒక్కో సువాసన. పూల రంగు, సువాసనల ప్రభావం మనిషి మీద ఉంటుంది. ఈ పూల రేకులతో, మొక్కలలోని హార్మోన్లు ఉంటాయి. ఇవి మనిషికి మేలు చేసేవి. అందుకే ఔషధాల తయారీలో పూలను వాడుతారు. గులాబీ పూలు మనిషి మూడ్‌ను మారుస్తాయి. ఎంతో విచారంలో ఉన్న వారికి గులాబీలు అందించినట్లయితే వారి మనసులో ఆనందం మొదలవుతుంది. గులాబీల నుండి తీసిన రసాయనాలు మానవ కాలేయం, పిత్తాశయాల పనితీరును మెరుగుపరుస్తాయి.

మేరీగోల్డ్ పూలు యాంటీసెప్టిక్‌గా పనిచేస్తాయి. గాయాలకు రాసే ఆయింట్‌మెంట్లలో ఈ పూలు ఉపయోగిస్తారు. చమేలీ పుష్పాలు పేగు పనితీరును ఎంతగానో మెరుగుపరుస్తాయి. రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. కడుపునొప్పి, నోటిలో నంజు పొక్కు నుండి ఉపశమనం కలిగిస్తుంది. డాంజిలియన్ పూలు రక్తలేమి, కామెర్ల చికిత్సలో వాడుతున్నారు.

## సాధారణ శ్వాసకు ప్రాణాయామానికి తేడా ఏంటి..?

ప్రాణాయామానికి సాధారణ శ్వాసకు తేడాలున్నాయి. సాధారణ శ్వాసలో తక్కువ మోతాదులో ఆక్సిజన్ తీసుకుని, తక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదలడం జరుగుతుంది. అదే ప్రాణాయామం విషయానికి వస్తే ఎక్కువ మోతాదులో ఆక్సిజన్ పీల్చుకుని ఎక్కువ మోతాదులో కార్బన్‌డై ఆక్సైడ్ వదులుతాం. సాధారణ శ్వాసక్రియలో శ్వాస తీసుకోవడం వేగంగా జరుగుతుంది. నిమిషానికి పన్నెండు నుంచి పదిహేను వరకూ ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి. అదే ప్రాణాయామంలో శ్వాసక్రియ నిదానంగా జరుగుతుంది. నిమిషానికి ఐదు నుంచి 8 ఉచ్ఛ్వాస నిశ్వాసాలుంటాయి.సాధారణ శ్వాసపై మనకు అదుపు ఉండదు. అది అప్రయత్నంగా జరిగిపోతూ ఉంటుంది. అయితే ప్రాణాయామంలో శ్వాస మీద ప్రత్యేక ధ్యాస ఉంటుంది. ప్రతి మార్పును గమనిస్తూ ఉంటాం. సాధారణ శ్వాస తీసుకునేందుకు ఎటువంటి నిబంధనలు ఉండవు. అదే ప్రాణాయామం చేయడానికి పూరక, కుంభక, రేచక, శూన్యక నియమాలను పాటించడం జరుగుతుంది. సాధారణ శ్వాసలో చింతలూ, చికాకులూ మనల్ని వదిలిపెట్టవు. అదే ప్రాణాయామం విషయానికి వచ్చేసరికి మనలో ఆందోళనలు తగ్గుతాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. శరీరక, మానసిక సమస్యలు క్రమంగా దూరమవుతాయి.

## చర్మం ముడుతలను తగ్గించే 'ఖర్బూజా పండు'

❍ పావుకప్పు ఖర్బూజా పండు గుజ్జులో రెండు టీస్పూన్ల పాలను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుని శుభ్రం చేసుకుంటే చర్మంపైన ముడుతలను తగ్గిస్తుంది. అంతేకాకుండా చర్మం కూడా మృదువుగా తయారవుతుంది.

❍ ఖర్బూజా గింజలను ఎండబెట్టి, గింజలపై పొట్టు తీసివేసి మెత్తగా నూరుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకోవాలి. తరువాత మెల్లిగా మర్దనా చేసుకున్నట్లయితే చక్కటి స్క్రబ్‌లాగా పనిచేసి శ్వేదగ్రంథులను తెరచుకునేలా చేస్తుంది. దాంతో చర్మం చూడగానే ఇట్టే ఆకట్టుకునేలా మెరిసిపో తుంది.

❍ ఖర్బూజా పండు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఈ పండును క్రమం తప్ప కుండా తీసుకున్నట్లయితే ఎసిడిటీ, అల్సర్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో లవణాలు, నీటి శాతం తగ్గటంవల్ల వచ్చే మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లను కూడా దూరమవు తాయి. ఈ పండు తొక్కను కషాయంలాగా కాచి కొబ్బరినీటితో కలిపి తీసుకుంటే మూత్ర సంబంధ వ్యాధులు తగ్గుముఖం పడతాయి.

## అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో తెలుసా?


మొక్కల్లో అత్యంత వేగంగా పెరిగే మొక్క ఏదో ఎంతమందికి తెలుసు? వాటర్ హయసింత్ అనే నీటిమొక్క చాలా వేగంగా పెరుగుతుంది. ఇది దక్షిణ అమెరికా ప్రాంతానికి చెందినదైనా ఇంచుమించు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించింది. దీనికి గంట ఆకారంలో ఉండే పువ్వులు పూస్తాయి. అందుకే మొదట్లో దీనిని ఇతర ప్రాంతాల వారు కూడా పెంచడానికి ఇష్టపడ్డారని భావిస్తున్నారు. ఈ మొక్కలు చాలా త్వరగా పెరగడంవల్ల వీటి సంఖ్య రెండు వారాల్లోనే రెట్టింపవుతుంది. సరస్సులో వీటి పెరుగుదల పడవ ప్రయాణాలకి, చేపలు పట్టడానికి అడ్డంకిగా మారుతుంది. ఈ మొక్కల వల్ల దోమలకు మంచి నివాసం దొరికి వాటి సంఖ్యతోపాటు వ్యాధులు కూడా పెరుగుతాయి. అందువల్ల వీటిని కలుపు మొక్కలుగా భావించి వీటి నిర్మూలనకి ప్రయత్నిస్తుంటారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జపాన్ పైలట్లు ఈ మొక్కలతో నిండి ఉన్న చెరువులను పొలాలుగా భావించేవారట. దానితో యుద్ధ విమానాలను అక్కడ దించడానికి ప్రయత్నించడంతో అవి కూలిపోయేవట. అందుకే వాటిని జపాన్ జబారా అంటారు.



## వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

అమ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మమ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా. మన వెంట్రుకలు నల్లగా, ఆకర్ష ణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.

# సిరులొలికించే సింహాద్రినాథుడు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అతిప్రాచీనమైన నారసింహ పుణ్యక్షేత్రం సింహాచలం. విశాఖపట్నానికి 16కి.మీ. దూరంలో సముద్ర మట్టానికి 800 అడుగుల ఎత్తున ఓ పెద్ద కొండపై వరహ నరసింహస్వామి ఆలయం వెలసింది. ఏడాదిలో 364 రోజులు స్వామి మూర్తి పూర్తిగా చందనంతో కప్పబడి లింగాకార రూపంలో దర్శనమిస్తుంది. వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రం నిజరూపంలో స్వామి భక్తులకు దర్శనమిస్తారు. దీనినే చందన యాత్ర అంటారు. దక్షిణ భారతదేశంలో అతి పెద్ద ఆలయాల్లో ఇదొకటి. ఆలయం వరకు నిర్మించిన ఘూటరోడ్డు అవాస, జీడిమామిడి తోటల మధ్యగా పోతుంది. సందర ప్రకృతి దృశ్యాలతో ఈ క్షేత్రం మనసుకు హాయి గొలుపుతుంది. కొండ ఎక్కేందుకు మెట్లదారి కూడా ఉంది. పర్వతం ఎక్కుతుంటే క్రమంగా గంగాధర, గోదావరి ధార, కూర్మధార, ఆకాశధార తదితర ధారలు కనిపిస్తాయి. ఇవన్నీ స్నానానికి అనుకూలంగా ఉంటాయి. పూర్వం హిరణ్య కశిపుణ్ణి సంహరించిన తరువాత ప్రహ్లాదునిచే ఈ స్వామిని ఇక్కడ ప్రతిష్ఠించినట్టు ఇతిహాసం పేర్కొంటోంది. ఇక్కడి ప్రధాన దైవం విష్ణువు. క్షేత్ర పాలకుడు ఈశ్వరుడు. అత్యంత పురాతనమైన ఈ క్షేత్రంలో 500 శిలా శాసనాలు లభించాయి. ఇందులో ఎక్కువ భాగం 11వ శతాబ్దానికి చెందినవి. 9వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు చారిత్రక ఆధారాలవల్ల తెలుస్తోంది. ఆయాకాలాల్లో ఈ ఆలయాన్ని పునరుద్ధరిస్తూ వచ్చిన రాజులలో కులోత్తుంగం చోళుడు (11వ శతాబ్దం), కోణార్క దేవాలయాన్ని నిర్మించిన తూర్పు గంగరాజు నరసింహదేవుడు (13వ శతాబ్దం), విజయనగర సామ్రాజ్య సార్వభౌముడు, శ్రీకృష్ణదేవరాయలు, అలాగే పూసపాటి వంశీయులైన విజయనగర రాజులు ఉన్నారు. ఈ ఆలయంలో గర్భ గృహం, ముఖమండపం, ఆస్థాన మండపం, కళ్యాణ మండపం, అమ్మవారి గుడి ఉన్నాయి. ఈ దేవాలయం శిల్పకళా సంపదకు ప్రసిద్ధి. ప్రధాన ఆలయాన్ని దక్షిణ దేశ శిల్ప వాస్తుశాస్త్ర ప్రకారం నిర్మించారు. ముఖ మండపాన్ని ఓఢ్ర పద్ధతిలో నిర్మాణం చేసారు. గర్భాలయంపై విమానాన్ని ద్రావిడ పద్ధతిలో నిర్మించారు. ఈ దేవాలయంలోని స్తంభాలు శిల్ప సౌందర్యానికి నామాంతరంగా నిలుస్తాయి. ఒక్కో స్తంభాన్ని మలచడానికి ఒక్కో ప్రత్యేక పద్ధతిని అవలంభించినట్టు సృష్టమవుతుంది. కొన్ని స్తంభాలపై నాగబంధం, కొన్నింటిపై స్త్రీ విగ్రహాలు దర్శనమిస్తాయి. గర్భాలయం చుట్టూ విష్ణు అవతారాలను చెక్కారు. కొన్ని శృంగార దృశ్యాలు కూడా ఉన్నాయి. గుడి ముఖ మండపంలో ఓ స్తంభం ఉంది. దీన్ని కప్పస్తంభమని పిలుస్తారు. దీన్ని కౌగలించుకుంటే సంతాన సౌభాగ్యం కలాగుతుందని, అనుకున్న కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ఇక మండపంలో పలు స్తంభాలపై అలసా కన్యల విగ్రహాలను అందంగా తీర్చిదిద్దారు. ఈస్వామికి ఎన్నో విలువైన ఆభరణాలున్నాయి. సింహాచలం కొండ దిగువున స్వామి వారి పుష్కరిణి ఉంది. ప్రతి ఏటా పుష్యబహుళ అమావాస్య రోజున స్వామి తన దేవేరుల సమేతంగా కొండ దిగి వచ్చి పుష్కరిణిలో ఉన్న భైరవస్వామిని దర్శించి తిరిగి కొండకు చేరుకుంటారని స్థల పురాణం వల్ల తెలుస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఈ క్షేత్రానికి వచ్చి మొక్కుబడులు తీర్చుకుంటారు. ప్రతిరోజు 5వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని ఉచితంగా సమకూర్చేందుకు ఆలయ నిబంధనలు అనుమతిస్తున్నాయి. భక్తులు ప్రతిరోజు 3 నుంచి 10వేల మంది వరకు వస్తుంటారని ఆలయ అధికారులు చెబుతారు. ఈ ఆలయానికి ఏటా రూ. 40 కోట్ల ఆదాయం సమకూరుతోంది. ఈ క్షేత్రానికి విజయనగరం పూసపాటి వంశీయులైన రాజులు 11, 200 ఎకరాలను ఉదారంగా సమర్పించడం గొప్ప విశేషంగా చెబుతారు. కొండ మీద గల గజపతి సత్రంలో 48 గదులున్నాయి. 8 కాటేజీలున్నాయి. కొండ కింద గల నారసింహ సదన్‌లో 68 గదులు, అలాగే టి.టి.డి నిర్మించిన సత్రంలో 12 గదులున్నాయి. పుష్కరిణి సత్రంలో 40 గదులున్నాయి.




## బొప్పాయితో బోలెడు లాభాలు..!

బొప్పాయి' పండు ఏడాది పొడవునా మనకు విరివిగా లభిస్తుంది. దీన్ని వివిధ రకాల ఔషధాల తయారీలోనూ ఎక్కువగా వాడుతున్నారు. ఉష్ణమండల ప్రదేశాల్లో ఎక్కువగా పండే బొప్పాయి ఆకులు, విత్తనాలు, పాలు మనకు అనేక ఆరోగ్యకర ప్రయోజనాలను కలిగిస్తాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చర్మ సంరక్షణకు బొప్పాయి బాగా పనిచేస్తుంది. దీన్ని ముఖానికి ఫేస్‌ప్యాక్‌గా వేసి వాడుకోవచ్చు. ముఖంపై ఏర్పడిన మచ్చలకు, మొటిమలకే కాక, వివిధ చర్మ వ్యాధులకు కూడా ఉపయోగించవచ్చు. చర్మంలో ఏర్పడే మృత కణాలను, మృత చర్మాన్ని పోగొడుతుంది. చర్మం మరింత ప్రకాశించేందుకు బొప్పాయి తోడ్పడుతుంది. వయస్సు మీద పడిన వారిలోనూ ఇది తన ప్రభావాన్ని చూపిస్తుంది. వారి సౌందర్యాన్ని పెంచుతుంది.

2. శరీరంలోని, రక్తకణాలలోని కొవ్వును తీసివేయడంతోపాటు గుండెపోటు రానీయకుండా చూస్తుంది. శరీరంలో హాని కలిగించే టాక్సిన్లను బొప్పాయి తొలగిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థకు చక్కని ఔషధంగా పనిచేస్తుంది. రోజూ బొప్పాయిని మన ఆహారంలో భాగంగా చేసుకుంటే జీర్ణ సమస్యలు తలెత్తవు. మలబద్ధకానికి బొప్పాయి మంచి మందు.




3. విటమిన్ ఎ, సిలు బొప్పాయిలో ఉంటాయి. శరీర రోగ నిరోధక శక్తిని పెంచే గుణాలు బొప్పాయిలో ఉన్నాయి. జ్వరం, జలుబు, ఫ్లూతో బాధపడే వారు దీన్ని తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. రోజూ బొప్పాయి తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

4. మహిళల్లో తలెత్తే రుతు సంబంధ సమస్యలను తొలగిస్తుంది. కాలేయ సమస్యలను నివారిస్తుంది. కాలేయంలో ఉండే క్యాన్సర్ కారక క్రిములను నాశనం చేస్తుంది.

5. అధిక బరువు ఉన్నవారు నిత్యం బొప్పాయిని తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. ఇందులో ఉన్న పోషకాలు తక్కువ క్యాలరీలను అందజేస్తాయి. సన్నగా మారాలనే వారికి బొప్పాయి మంచి అవకాశాన్ని కల్పిస్తుంది.

6. చుండ్రు సమస్యతో బాధపడేవారు బొప్పాయి గుజ్జులో నాలుగు చుక్కల నిమ్మరసం, వెనిగర్ కలిపి తలకు పట్టించి గంటయ్యాక తలస్నానం చేస్తే సమస్యకు తగిన పరిష్కారం లభిస్తుంది.



7. పచ్చి బొప్పాయిని మెత్తని ముద్దగా చేసి దాని నుంచి రసం తీసి కొబ్బరి నూనెలో కలపాలి. ఆ నూనెను తలస్నానానికి ముందు రోజు రాస్తే ఫలితం ఉంటుంది.

8. బొప్పాయి, అరటి గుజ్జును సమపాళ్లలో తీసుకుని మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. ఈ మిశ్రమంలో నాలుగు చుక్కల వెనిగర్, కొంత నీరు కలిపి ముఖానికి మర్దనా చేసుకుని కడిగేస్తే చర్మం శుభ్రపడుతుంది. ఇది చక్కని క్లీన్సర్‌గా పనిచేస్తుంది.

9. చర్మం గరుకుగా ఉంటే బొప్పాయి గుజ్జును రాసి కొంత సేపటి తరువాత నీటితో కడిపి మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల చర్మం మృదుత్వాన్ని పొందుతుంది.

10. బొప్పాయి కలిపిన ముల్తానీ మట్టితో తరచూ పూత వేసుకోవడం వల్ల ముడతల సమస్యను అదుపులో ఉంచుకోవచ్చు.

# బస్సు డ్రైవర్ కొడుకు మేయర్ అయ్యాడు!

లండన్: బ్రిటన్ రాజధాని లండన్ మేయర్ గా తొలిసారి ఓ ముస్లిం వ్యక్తి ఎన్నికయ్యారు. పాకిస్థాన్ కు చెందిన బస్సు డ్రైవర్ కొడుకు అయిన సాధిఖ్ ఖాన్ లేబర్ పార్టీ తరపున లండన్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. ఈ చరిత్రాత్మక గెలుపుతో దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత బ్రిటన్ రాజధానిపై లేబర్ పార్టీ తన జెండా ఎగురవేసింది. 'సూపర్ థార్స్ డే పోల్స్' పేరిట హోరాహోరీగా జరిగిన లండన్ ఎన్నికల్లో ప్రతిపక్ష లేబర్ పార్టీ తరపున సాధిఖ్ ఖాన్ బరిలోకి దిగారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ పోరులో తన ప్రత్యర్థి, కన్జర్వేటివ్ పార్టీ అభ్యర్థి జాక్ గోల్డ్ స్మిత్ పై 9శాతం ఓట్ల ఆధిక్యంతో సాధిఖ్ విజయం సాధించారు. ఆయనకు పోలైన ఓట్లలో 46శాతం ఓట్లు దక్కాయి. ఈ క్రమంలో లండన్ సిటీ హాల్ లో తొలి ముస్లిం మేయర్ గా ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీ రావాలంటే 50శాతం ఓట్లు సాధించాలి. కానీ,సాధిఖ్ ఆ మేరకు రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కబెట్టారు. రెండో ప్రాధాన్యం ఓట్లలోను సాధిఖ్ దారిదాపుల్లో గోల్డ్ స్మిత్ రాలేకపోయారు.

ఈ విజయంతో లండన్ మేయర్ పీఠంపై ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న అధికార కన్జర్వేటివ్ పార్టీని కూలదోసి దానిని లేబర్ పార్టీ కైవసం చేసుకుంది. పాకిస్థాన్ సంతతికి చెందిన ఖాన్ 2005లో టూటింగ్ ఎంపీగా గెలుపొందారు. మాజీ ప్రధాని గార్డన్ బ్రౌన్ కేబినెట్ లో కీలక వ్యక్తిగా పనిచేశారు. ఆయనకు తీవ్రవాదులతో సంబంధాలు అంటగడుతూ ప్రత్యర్థి, దివంగత బిలియనీర్ సర్ జేమ్స్ గోల్డ్ స్మిత్ కొడుకు జాక్ చేసిన ప్రచారం తిప్పికొట్టింది. లండన్ లోని భిన్న మతాలు, సంస్కృతుల ప్రజలను విడగొట్టడానికి జాక్ ప్రయత్నిస్తున్నారని సాధిఖ్ ప్రచారంలో దూసుకెళ్లారు.

# రాత్రి 10 తర్వాత మహిళలు పని చేయొచ్చు

హైదరాబాద్ : రిటైల్ వ్యాపారంలో రాత్రి 10 గంటల తర్వాత కూడా మహిళా ఉద్యోగులు పనిచేసేందుకు ప్రభుత్వం అనుమతించనుంది. అయితే, ఇందుకోసం సంస్థలు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

రిటైల్ ఎంటర్టైన్మెంట్ జోన్‌ల ఏర్పాటులో భాగంగా, చిన్నపిల్లలకోసం ప్రత్యేక జోన్‌లతో పాటు.. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అంతర్జాతీయ స్థాయి వేర్‌హౌజ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతినివ్వనుంది. నూతన రిటైల్ పాలసీలో ఈ మేరకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు.

సీఎస్ రాజీవ్‌శర్మ అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ మిశ్రా, మున్సిపల్ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంజీ గోపాల్, హోంమంత్రిత్వశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది, పరిశ్రమలశాఖ కమిషనర్ మానిక్‌రాజ్, కార్మికశాఖ అధికారులు పాల్గొన్నారు.

# రింగురింగుల జుట్టుతో జాగ్రత్తసుమా!



రింగు రింగుల జుట్టు సాధారణంగా ఉండే జుట్టుకంటే పెళుసుగా ఉండటమేగాకుండా, పొటిపొడిగా ఉంటుంది. కాబట్టి రింగుల జుట్టు ఉన్నవారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. రింగుల జుట్టు ఉన్న వారు షాంపూతో వారానికి ఒక సారైనా తప్పకుండా తలస్నానం చేయాలి. దానివల్ల తలలో చర్మం, వెంట్రుకలు జిడ్డులేకుండా ఉంటాయి. తలస్నానానికి మాయిశ్చరైజింగ్ షాంపూ అయితే మరీ మంచిది. ఇది జుట్టు పొడిపొడిగా ఉంచేందుకు సహకరిస్తుంది. వారంలో వీలనైనన్ని సార్లు షాంపూతో తలస్నానంచేస్తే రింగుల జుట్టు జిడ్డులేకుండా ఆరోగ్యంగా ఉంటుంది. అయితే స్నానం చేసిన తరువాత రింగుల జుట్టును సహజంగానే గాలికి ఆరనివ్వాలి. అలాకాకుండా డ్రయ్యర్‌నుగనుక వాడితే జుట్టు విరిగిపోయే ప్రమాదం ఉంటుంది. అసలే రింగు రింగులుగా ఉన్న జుట్టు మరింతగా రింగులు తిరగకుండా ఉండేందుకు యాంటిఫ్రిజ్ సిరమ్‌ను ఉపయోగించటం ఉత్తమం. ఈ సిరమ్‌ను జుట్టు కుదుళ్లనుంచీ రాస్తే సరిపోతుంది.

# నల్లగా ఉన్నారని బాధపడుతున్నారా...?

మహిళలు నల్లగా ఉన్నారని బాధపడుతున్నారా.. అయితే ఇక మీరు బాధపడాల్సిన పనిలేదు. నల్లగా ఉన్నవాఉ మీగడలో పసుపు కలుపుకుని ప్రతిరోజూ చర్మానికి రాసుకుంటే మెరిసే ఛాయను పొందుతారని బ్యూటీషియన్లు అంటున్నారు. మీగడలో పసుపు కలిపి ప్రతిరోజూ చర్మానికి రాసుకుని పది నిమిషాల తర్వాత మెత్తగా, నెమ్మదిగా అక్కడక్కడ మసాజ్ చేస్తే రంగులో తేడా గమనించవచ్చు. నిమ్మ, తులిస ఆకుల రసం సమపాళ్లలోకలిపి రోజుకు రెండుసార్లు ముఖానికి పట్టించాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. అలాగే బంగాళాదుంపల రసం తీసిముఖానికి రాసుకుని 20 నిమిషాల తర్వాత చల్లని నీటితోకడిగేయాలి.

# మీనాల్లాంటి 'కన్నుల' సంరక్షణ ఎలా..?



వంటగదిలో పనిలో ఉన్నప్పుడో లేదా ఇంటి పనుల్లో నిమగ్నమై ఉన్నప్పుడో కంట్లో నలుసు పడితే.. చేత్తో నలపటంకానీ, రుద్దటంకానీ చేయవద్దు. అలా చేస్తే చేతికి ఉండే మట్టి, ధూళికణాలు, సూక్ష్మక్రిములు కంట్లో చేరి అలెర్జీ, ఇన్‌ఫెక్షన్లను కలిగించే ప్రమాదం ఉంటుంది. కంట్లో నలకపడితే వెంటనే చేతులను శుభ్రం చేసుకుని చేతివేళ్లతో నీటిని కళ్లపై చిలకరించి మెత్తని, శుభ్రమైన గుడ్డతో కళ్లు తుడిస్తే సరిపోతుంది. కళ్లను రోజుకు వీలైనంత వరకు రెండుసార్లుకంటే ఎక్కువ కడుగకూడదు. కంటికి సరిపడా నిద్ర, విశ్రాంతి ఇవ్వడం చాలా అవసరం. కంటి అందాన్ని పెంచేందుకు వాడే వస్తువులు సాధ్యమైనంతవరకు కంపెనీ ఉత్పత్తులనే వాడాలి. కాటుక దిద్దిన కళ్లచూపు చాలా శృంగార భరితంగా ఉంటుంది. అయితే కాటుక పెట్టుకునేటప్పుడు చేతివేళ్లు శుభ్రంగా లేకపోతే క్రిములు కంట్లోకి ప్రవేశించి లోపలి భాగాలు దెబ్బతినే ప్రమాదముంది. అందువల్ల చేతులు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

కనురెప్పల వెంట్రులకు నలుపు రంగుతో సింగారిస్తే కళ్లు పెద్దవిగా చాలా అందంగా ఉంటుంది. కళ్లకు మంచి షేప్ రావడంకోసం ఐ లైనర్‌ను వాడతారు. దీన్ని వాడేటప్పుడు కంట్లో చిన్న చుక్క కూడా పడకుండా ఉండేలా జాగ్రత్తపడాలి. కంటి మేకప్ అవసరం తీరిన తర్వాత తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండకపోతే కళ్లకు ప్రమాదం జరగవచ్చు. కొంతమంది మేకప్ తొలగించేందుకు దూదిని నీటిలో ముంచి శుభ్రం చేస్తుంటారు. ఇది సరైన పద్ధతికాదు.

మేకప్‌ను తొలగించేందుకు తయారైన ప్రత్యేకమైన ఆయిల్‌ను మాత్రమే ఉపయోగించాలి లేదా బేబీ ఆయిల్ వాడాలి.

# పైనాపిల్, స్ట్రాబెర్రీలతో ఆల్మండ్స్ జెల్లీ పుడ్డింగ్



**కావలసిన పదార్థాలు:** పైనాపిల్ జెల్లీ.. అర ప్యాకెట్, స్ట్రాబెర్రీ జెల్లీ.. అర ప్యాకెట్, పాలు.. రెండు కప్పులు, సన్నగా తరిగిన చైనా గడ్డి.. 2 టీస్పూన్లు, పంచదార.. 3 టీస్పూన్లు, ఆల్‌మండ్స్.. కట్‌చేసినవి 2 టీస్పూన్లు, ఆల్‌మండ్ ఎసెన్స్.. కొన్ని చుక్కలు, చక్కెర... ఒక కప్పు, నీళ్లు.. 4 కప్పులు.

**తయారీ విధానం:** ముందుగా నీటిలో షుగర్ కరిగించి మిశ్రమం తయారుచేసి, ఫ్రిజ్‌లో ఉంచాలి. ప్యాకెట్ మీదున్న సమాచారం ప్రకారం రెండు రకాల జెల్లీలను తయారుచేసుకోవాలి. రెండింటినీ విడివిడిగా తయారుచేసి ఫ్రిజ్‌లో పెట్టి ఉంచాలి. చైనా గడ్డిని అరకప్పు నీటిలో కలిపి సన్నటి మంటమీద ఉడికించి, దానికి పాలు, 3 స్పూన్ల చక్కెర కలిపి ఉడికించి చక్కెర కరిగిన తరువాత దించాలి. చల్లారాక ఎసెన్స్, ఆల్‌మండ్ ముక్కలు వేసి కలిపి ఫ్లాట్‌గా ఉండే డిష్‌లో పోసి ఫ్రిజ్‌లో ఉంచి చల్లబరచాలి.

ఇవన్నీ గడ్డకట్టిన తరువాత తీసి జెల్లీలను, గ్రాస్‌ను డైమండ్ షేప్‌లో కట్‌చేసి సర్వింగ్ డిష్‌లో ముక్కలను ఉంచి వాటిమీద ముందుగా తయారుచేసుకున్న చక్కెర మిశ్రమం పోయాలి. దానిపై డ్రెయిన్డ్ లిచీస్‌ను అమర్చిన తరువాత సర్వ్ చేయాలి. చక్కెర మిశ్రమం బదులు ఐస్‌క్రీమ్‌ల లేదా క్రీముతో సర్వ్ చేసుకోవచ్చు.

# చూడముచ్చటైన 'హనీ క్యాండీలు'

**కావలసిన పదార్థాలు:**

క్రీం.. ఒక కప్పు, పంచదార.. ఒక కప్పు, తేనె.. ఒక కప్పు, వెన్న.. అర కప్పు, వెనిలా ఎసెన్స్.. ఒక టీ స్పూన్, గ్రీన్ ప్రూఫ్ కాగితం. ఒకటి, పాలరాతి బిళ్లలు.. తగినన్ని (ఒకే సైజు, ఒకే ఎత్తు, పొడవుగా ఉండేవి)

**తయారీ విధానం:**

వెడల్పాటి పాత్రలోకి క్రీం తీసుకుని, అందులో పంచదార, వెన్న, తేనె, వెనీలా ఎసెన్స్ ఒకదాని తరువాత ఒకటి వేయాలి. పంచదార, వెన్న కరిగేంతదాకా సన్నటి మంటపై ఉంచి కలుపుతూ ఉండాలి. మిశ్రమం గట్టిపడిందీ లేనిదీ తెలుసుకోవాలంటే అర చెంచాడు మిశ్రమాన్ని తీసుకుని బాగా చల్లటి నీటిలో వేయాలి. గట్టిపడి ఉన్నట్లయితే పట్టుకోగానే ఉండలా అవుతుంది. అలా గట్టిపడినట్లు నిర్ధారణ చేసుకున్నాక స్టౌ ఆపివేయాలి.

ఇప్పుడు గ్రీన్ ప్రూఫ్ కాగితాన్ని పరచి చుట్టూ



పాలరాతి బిళ్లల్ని ఉంచాలి. అందులో తేనె మిశ్రమాన్ని వంపాలి. మిశ్రమం గట్టిపడ్డాక రాళ్లను తీసివేయాలి. మందంగా ఉండే కత్తికి నూనె లేదా నెయ్యిరాసి పొడుగ్గా కోయాలి. అంతే క్యాండీలు సిద్ధం. అయితే చూడముచ్చటగా ఉంటాయి.

# ఆరోగ్యం

# చెవి కాస్త పదిలం

చెప్పులోని రాయి... చెవిలోని జోరిగ పెట్టే ఇబ్బంది అంతా ఇంతా కాదని అంటుంటారు కానీ కొన్ని సార్లు ఏ జోరీగా లేకపోయినా ఏదో తిరుగుతున్నట్టుగా మెదడులో రొద భరించతరం కాదు. ఒక్కోసారి చెవిలో దురదతో ఏమీ తోచదు. మరే పనిమీద మనసు కుదరదు. ఇలాంటి సమస్యలు చిన్నవే కానీ.... కానీ ఇవి కలిగించే ఇబ్బంది అది ఎదుర్కొంటున్న వారికే అర్థమవుతుంది. దీపావళి పండగ వెలుగుల పండగ మాత్రమే కాదు టపాసుల పండగ కూడా. టపాసుల శబ్దాలు కూడా ఉంటాయి. వీటి వల్ల కూడా చెవికి నష్టం జరగవచ్చు. దీని గురించిన కొద్ది పాటి అవగాహన.....

చెవిలో దురద వల్ల మరే పని తోచదు. ఇలా చాలా ఇబ్బంది పెట్టే చెవిలో దురదకు కారణం చాలాసార్లు చెవిలోని చర్మం పొడిబారడమయి ఉంటుంది. కొన్ని సార్లు ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా కావచ్చు. అది ఫంగల్ ఇన్‌ఫెక్షన్ అయితే దురదతో పాటు చెవి నుంచి స్రావాలు కూడా వస్తుంటాయి.

-ఆటైటిస్ మీడియా - అంటే మధ్య చెవిలో నీరు చేరడం. ఇలా మధ్య చెవిలో నీరు చేరడం వల్ల చెవిలో దురదగా ఉంటుంది.

-సొరియాసిస్ వల్ల కూడా చెవిలో దురద రావచ్చు. ఒక్కోసారి సొరియాసిస్ చెవిలోపలే ప్రారంభం కావచ్చు.

-చెవిలో చుండ్రు చేరడం వల్ల కూడా చెవిలో దురద వచ్చే అవకాశాలున్నాయి. ఎందుకంటే చెవిలోపలి చర్మం, తల పై ఉండే చర్మం ఒకే విధమైనవి. చాలా సందర్భాల్లో తలలో కూడా చుండ్రు ఉన్నపుడే చెవిలోనూ చుండ్రు చేరుతుంది

కానీ కొన్ని సార్లు కేవలం చెవిలో మాత్రమే కూడా చుండ్రు ఉండవచ్చు.

-చెవిలో వ్యాక్స్ ఎక్కువగా పోగుపడిపోవడం కూడా దురదకు కారణం అవుతుంది.

-సాధారణంగా దురద దానంతటదే తగ్గిపోవాలి. అలా తగ్గడం లేదంటే తప్పనిసరిగా డాక్టర్‌ని కలిసి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. పొడి చర్మం వల్ల దురదగా ఉన్న వారికి చర్మంలో తేమ నిలిపి ఉంచేందుకు క్రీములు, చెవిలో తడి ఎక్కువగా ఉండడం వల్ల లేదా ఇన్‌ఫెక్షన్ వల్ల దురద వచ్చేట్టయితే డ్రాప్స్ వంటి మందులు అందుబాటులో ఉన్నాయి. వీటిని డాక్టర్ సలహాతో వాడడం వల్ల దురద నుంచి విముక్తి పొందవచ్చు. లేదా మరే ఇతర కారణంతోనైనా దురద వస్తుంటే దానికి చికిత్స తీసుకోవడం ద్వారా చెవిలో దురద తగ్గిపోతుంది.

**శబ్దాలు**

కొంత మందికి చెవిలో నిరంతరంగా ఏదో ఒక శబ్దం వినిపిస్తున్నట్టుగా ఉంటుంది. ప్రశాంతంగా ఉన్న సమయాల్లో, నిద్రలో ఈ శబ్దాలు ఎక్కువగా ఉన్నట్టుగా అనిపిస్తుంది. వీటి వల్ల జీవితంలో ప్రాశాంతత లోపించిన భావన కలుగుతుంది. అయితే ఇలా చెవిలో శబ్దాలు రావడానికి చాలా కారణాలుంటాయి. మెదడులో శ్రవణ నాడికి పైన చెవికి శ్రవణ నాడికి మధ్య భాగంలో ఉండే కాక్లియాలో ఉండే ఎయిర్ సెల్స్‌లో వచ్చే తేడాల వల్ల ఇలా చెవిలో రణగొణ ధ్వనులు రావచ్చు. ఇలా చెవిలో శబ్దం రావడాన్ని టినిటస్ అంటారు. మన మెదడు ఒకసారి ఒకే శబ్దాన్ని స్పష్టంగా గ్రహించగలుగుతుంది. మరేదైనా ఇతర శబ్దాల మీదకు దృష్టిని మళ్లించడం ద్వారా వీటి నుంచి విముక్తి పొందవచ్చు.

ఇలా శబ్దాలతో పాటుగా కళ్లు తిరగడం, తలనొప్పి, వినికిడి తగ్గడం, వాంతుల వంటి లక్షణాలుంటే మాత్రం వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ఇలాంటి సందర్భాలు మరేదైనా ప్రమాదరకరమైన స్థితి లక్షణం కావచ్చు. కాబట్టి ఎందుకు ఇలాంటి శబ్దాలు వస్తున్నాయనే విషయాన్ని తప్పనిసరిగా నిర్ధారించు కోవాల్సి ఉంటుంది.

**నొప్పి**

చెవిలో నొప్పి భరించతరం కానీ విధంగా ఉంటుంది. చెవిలో నొప్పి రావడానికి చాలా కారణాలున్నాయి. -చెవిలో ఇన్‌ఫెక్షన్ రావడం -చెవిలో ట్యూమర్లు ఏర్పడడం -దవడ కీలులో ఏదైనా చిన్న సమస్య వచ్చినా కూడా చెవిలో నొప్పి రావచ్చు

# ట్రాఫిక్ సమస్య పై డ్రీమ్ భీమిలి జె.ఏ.సి వినతి పత్రం




భీమునిపట్నం : డ్రీమ్ భీమిలి జాయింట్ ఏక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భీమిలి మెయిన్ రోడ్డుపై అడ్డంగా పెడుతున్న చిరు దుకాణాలు, కాయగూరల వ్యాపారస్థుల వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతోందని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భీమిలి జోనల్ కమిషనర్ సి హెచ్ గోవిందరావు కి వినతిపత్రం సమర్పించారు. ఈ వ్యాపారస్తులకు ఇదివరలో కేటాయించిన షెడ్డులలోకి తరలించడం వలన మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్య చాలా వరకు తీరుతుందని వారు వివరించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ భీమిలీ మెయిన్ రోడ్డు విస్తరణ జరగక పోవడంతో ఇరుకు రోడ్లపై ప్రజలు ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్నారని దీనికితోడు కాయగూరల మార్కెట్ మరియు చేపల మార్కెట్ రోడ్ల పైనే తమ విక్రయాలు కొనసాగిస్తూ నిత్యం ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్నారని, వారి కొరకు నిర్మించిన షెడ్డులను మందుబాబులకు అడ్డాలుగా మారాయని, దీనితో మహిళలు మార్కెట్ లోనికి వెళ్ళడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే రోడ్లపై ఉన్న మార్కెట్ ను వారికి కేటాయించిన షెడ్డులలోకి తరలిస్తామని హామీ ఇచ్చారు. తరువాత ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్ కు కూడా వినతిపత్రం ఇచ్చారు. భీమిలి మెయిన్ రోడ్డులో ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీసుల్ని ఉదయం, సాయంత్రం వేళల్లో నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బార్ అసోసియేషన్ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మేయర్ గొలగాని వెంకట హరికుమారి ని కలసిన వై సి పి విద్యార్థి యువజన విభాగం నాయుకులు



భీమునిపట్నం: భీమిలి వైఎస్ఆర్సిపి విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో విశాఖ మేయర్ గొలగాని వెంకట హరికుమారి ని కలసి అభినందనలు తెలిపారు.ఇందులో వై సి పి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్ ప్రభాకర్ నాయుడు యువజన విభాగం కొంకి వెంకటేష్ , నమ్మి లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాఖపట్నం : తణుకు ఎస్.ఎం.వీ.ఎం పాలిటెక్నిక్ కళాశాలలో ఈఈఈపూర్వ విద్యార్థులు (1994 - 97 ) కలయిక ఏప్రిల్ 3 న ఘనంగా నిర్వహించారు . ప్రస్తుత ప్రిన్సిపాల్ వై.రాజేంద్రబాబు , రిటైర్డ్ హెచ్ఒడి ఆంజనేయులు , ప్రస్తుత హెచ్ఒడి పి.రాజశేఖర్ శర్మ ,రిటైర్డ్ అధ్యాపకులు కె.కృష్ణమూర్తి ,అధ్యాపకులు ఐ.వెంకటదుర్గాప్రసాద్ కి ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. మధ్యాహ్నం వనసమారాధన కార్యక్రమం నిర్వహించి రోజంతా ఆటపాటలతో సందడిగా గడిపారు .చిన్ననాటి మదుర జ్ఞాపకాలను పంచుకున్నారు. కార్యక్రమానికి సుదూర ప్రాంతాలలో వివిధ రంగాలలో స్థిరపడిన వారంతా హాజరయ్యారు.



### విశాఖ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధి పనుల పై

## సమీక్ష సమావేశం నిర్వహించిన కె కె రాజు



విశాఖసిటీ : విశాఖ ఉత్తర నియోజకవర్గం లో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై జోన్ - 5 జీవీఎంసీ అధికారులతో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఇప్పటి వరకు ప్రతిపాదించిన అభివృద్ధి పనులు, ఇంకా జరగాల్సిన అభివృద్ధి పనులు , ఇప్పటికే పూర్త యి ప్రారంభోత్సవాలకు సిద్దంగా ఉన్న వాటి గురించి ఈ సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో జోన్-5 కమిషనర్ సింహాచలం , ఎస్.ఈ గణేష్ బాబు, ఈ.ఈ లు శ్రీనివాస్, పి.శ్రీనివాస్, డీ.ఈ శ్రీనివాస్ వర్మ, ఏ.ఈ లు అర్చన,గుప్త,గణేష్,టీపీవో యస్.జె.వి రెడ్డి,వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ఏపీలో భారీగా పెరిగిన కరోనా కేసులు

అమరావతి: ఏపీలో కరోనా తీవ్రత రోజు రోజుకీ మరింత అధికమవుతోంది. ఇటీవల కాలంతో పోలిస్తే ఒక్కరోజులో నమోదైన కేసుల సంఖ్య భారీగా పెరిగింది. 24 గంటల వ్యవధిలో 31,812 నమూనాలను పరీక్షించగా 2,331 మందికి కొవిడ్ నిర్ధారణ అయింది. అత్యధికంగా గుంటూరు జిల్లాలో 368, అత్యల్పంగా పశ్చిమగోదావరి జిల్లాలో 20 కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బులెటిన్‌లో వెల్లడించింది. తాజా సంఖ్యతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన కరోనా కేసుల సంఖ్య 9,13,274కి చేరింది.

ఒక్కరోజు వ్యవధిలో కొవిడ్ చికిత్స పొందుతూ 11 మంది మృతిచెందారు. చిత్తూరు జిల్లాలో నలుగురు, కర్నూలు జిల్లాలో ఇద్దరు, అనంతపురం, తూర్పుగోదావరి, కృష్ణా, నెల్లూరు, విశాఖపట్నం జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. తాజా మరణాలతో రాష్ట్రంలో కొవిడ్‌తో మృతిచెందిన వారి సంఖ్య 7,262కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 853 మంది కరోనా నుంచి పూర్తిగా కోలుకోగా.. ప్రస్తుతం 13,276 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 1,53,02,583 నమూనాలను పరీక్షించారు. ఇప్పటికి 8,92,736 మంది పూర్తిగా కోలుకున్నట్లు ప్రభుత్వం బులెటిన్‌లో పేర్కొంది.

### నూరు శాతం ఫలితాలతో

## సీఎం జగన్ కు కానుక ఇద్దాం

### - డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పాలనకు నిదర్శనంగా జిల్లాలో పరిషత్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం విజయం సాధించి తీరుతామని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రాష్ట్రంలో గురువారం మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు యధావిధిగా జరగనున్న నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలు యధావిధిగా జరగాలన్న హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని చెప్పారు. పోటీ నుంచి తప్పుకుని తోక ముడిచిన టీడీపీకి బుద్ధి వచ్చేలా అన్ని చోట్ల అత్యధిక మెజారిటీ సాధించాలని, సీఎం జగనన్నకు మెజారిటీలే కానుకలని చెప్పారు. ప్రజలంతా పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు.

పార్టీ పిలుపు మేరకు గత మూడు రోజులుగా విధులను సమర్థ వంతంగా నిర్వర్తించిన నాయకులు, కార్యకర్తల కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

### జిల్లాలో ఆసుపత్రులు కోవిడ్ పేషెంట్లకు

## వైద్య సేవలందించేందుకు సన్నద్ధం కావాలి

- ప్రతి ఆసుపత్రిలో ' హెల్ప్ డెస్క్ ' తప్పనిసరి
- అవసరమైన మందులు, కోవిడ్ మెటీరియల్ సిద్ధంగా ఉంచుకోవాలి
- 24/7 సేవలకు ఆసుపత్రులన్ని సిద్ధం కావాలి జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లాలో కోవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు కోవిడ్ పేషెంట్లకు వైద్య అందించడానికి పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు ఈ విషయంపై జాయింట్ కలెక్టరు-2 పి. అరుణ్ బాబు, పలువురు వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు విమ్స్, కె జి హెచ్, ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి, అనకాపల్లి, పాడేరు, జిల్లా ఆసుపత్రులు, నర్సీపట్నం, అరుకు ప్రాంతీయ ఆసుపత్రులలో స్పెషలిస్టు డాక్టర్లు, ఎం.బి.బి.ఎస్. డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, శానిటరీ వర్కర్లు, ఇతర సిబ్బంది, అందుబాటులో ఉన్న బెడ్స్, మందులు, కోవిడ్ మెటీరియల్ స్టాకు, అంబులెన్సులు, ఆక్సిజన్ సరఫరా, పేషెంట్లుకు ఆహారము, హెల్ప్ డెస్క్ ఏర్పాటు, ల్యాబ్ టెస్టులు, ఆసుపత్రులకు నిరంతర విద్యుత్తు సరఫరా, తదితర అంశాలపై ఆసుపత్రుల వారీగా వైద్యాధికారులతో సమీక్షించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు (24/7) పేషెంట్లుకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి లోటు పాట్లను సహించేది లేదని స్పష్టం చేశారు. ఆసుపత్రులలో ప్రతి ఒక్కరు తప్పని సరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకుని ఉండాలన్నారు. జిల్లా ఆసుపత్రుల కో-ఆర్డినేటరు, డా.లక్షణరావు అన్ని ఆసుపత్రులకు సత్వరమే వెళ్లి, పై విషయాలపై పరిశీలించి వివరాలను తెలియ జేయాలని ఆదేశించారు. ఆసుపత్రులలో శానిటేషన్ విషయంపై శ్రద్దవహించాలన్నారు. పేషెంట్లుకు మంచి ఆహారము అందించాలని, ఈ విషయంలో జాయింట్ కలెక్టరు-2 పి.అరుణ్ బాబు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ ఆసుపత్రిలో కూడా సమస్యలతో పేషెంట్లు ఇక్కట్లకు గురికాకుండా, ముందుగానే ప్రణాళికతో 24/7 వైద్య సేవలు అందించడానికి గాను డాక్టర్లు, ఇతర సిబ్బందికి తగు సూచనలు జారీ చేసి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, పేషెంట్లు బంధువులకు అవసరమైన సమాచారాన్ని అందించడానికి తగు చర్యలు చేపట్టాలన్నారు. కె జి హెచ్ లో కోవిడ్ పేషెంట్లు, ఇతర పేషెంట్లు కూడా చికిత్స కోసం వస్తారని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుని సిద్దంగా ఉండాలని కె జి హెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఛాతీ ఆసుపత్రికి అంబులెన్స్ ఏర్పాటు గావించాలని 108 కో ఆర్డినేటరును ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆంధ్రామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.వి. సుధాకర్, కె జి హెచ్ సూపరింటెండెంటు డా. మైథిలి, విమ్స్ డైరక్టరు డా. కె. సత్య వరప్రసాద్, అనకాపల్లి, నర్సీపట్నం, అరకు, పాడేరు వైద్య విధానపరిషత్ వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డా. పి. సూర్యనారాయణ, ప్రభుత్వ ఛాతీ ఆసుపత్రి పర్యవేక్షలు, తదితరులు పాల్గొన్నారు.

### భీమిలి నియోజకవర్గం

## అభివృద్ధికి సహకరించండి

- తాడేపల్లిలో సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలసిన రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- భీమిలి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై సానుకూలంగా స్పందించిన సీఎం జగన్మోహన్ రెడ్డి



విజయవాడ తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ని పర్యటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి ముత్తంశెట్టి తెలిపారు.

భీమిలీ నియోజకవర్గంలోని పద్మనాభం లో జూనియర్ కళాశాల (s ోఎడ్యుకేషన్ ), మదురవాడలో డిగ్రీ కళాశాల ( కో ఎడ్యుకేషన్), భీమిలిలో డిగ్రీ కళాశాల( బాలికల) ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి కోరారు. ఇంకా భీమిలి నియోజకవర్గంలో

నాడు - నేడు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి కోసం వివరించారు.. అలాగే ఈ క్రింది పనుల కోసం మొత్తం రూ.3611.00 లక్షలతో అభివృద్ధి..పనులు కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

- ప్రస్తుతం ఉన్న 30 పడకల సిహెచ్సి, భీమునిపట్నం 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని 1680 లక్షలతో -

సిహెచ్సి, భీమునిపట్నంకు నూతన మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించడం రూ.240.00

-ప్రస్తుతం ఉన్న పిహెచ్సి, మధురవాడను 30 పడకల ఆసుపత్రికి పెంచడం. రూ.380.00

-పిహెచ్సి, మధురవాడకు మౌలిక సదుపాయాలు కల్పించడం రూ.81.00.

- ఇప్పటికే ఉన్న పిహెచ్సి, ఆర్.తల్లవాలస 30 పడకల ఆసుపత్రికి అభివృద్ధి కోసం రూ.410.00 .

- ప్రస్తుతం ఉన్న పిహెచ్సి, ఆనందపురం 30 పడకల ఆసుపత్రికి అభివృద్ధి కి రూ.410.00

- ఇప్పటికే ఉన్న పిహెచ్సి, రేవాడి 30 పడకల ఆసుపత్రికి అభివృద్ధి కి రూ.410.00.

సాగర్ నగర్ నుంచి భీమిలీ బీచ్ ఫ్రంట్ అభివృద్ధి కొరకు 63 కోట్ల రూపాయలు నిధులు మంజూరుకు చొరవ తీసుకోవాలని దీని ద్వారా పర్యాటకులకు ఆహ్లాదకరమైన ప్రాంతాలుగా ఏర్పాటు కు కృషి చేస్తున్నామని చెప్పారు.అంతేకాకుండా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సాగర్ నగర్ (జూ పార్క్ దగ్గర), పెద్దా రుషికొండైట్ ఎం. తిమ్మపురాము బీచ్ (వ్యతిరేక రమణాయిడు స్టూడియో), తోట్లకొండ బీచ్ (సిలతోరనం నేచురల్ ఆర్చ్ దగ్గర), మంగమారిపేట బీచ్, చేపలుప్పడ బీచ్, ఐఎన్ఎస్ కళింగ బీచ్, ఎర్రమట్టి దిబ్బలు బీచ్ (Opp.Tourism రెస్టారెంట్), భీమిలి (భీమునిపట్నం) ఆయా బీచ్ ప్రాంతాలనుఅభివృద్ధి చేస్తూ... ఆయా బీచ్ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు అయిన లేడీస్ టాయిలెట్ / జెంట్స్ టాయిలెట్ తాగునీరు, దుస్తుల మార్పు గదులు ప్రథమ చికిత్స కేంద్రం, సిసిటివి కంట్రోల్ రూమ్, సిట్టింగ్ బెంచీలు ఫుడ్ కోర్టులు, పిల్లల పార్క్,పార్కింగ్, అభివృద్ధికి సుమారు రూ .63 కోట్లు ఖర్చు అవుతుందని తెలియచేశారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

దింతో ఉపాధి కల్పించడంతో పాటు పర్యాటక అభివృద్ధికి స్థానికులకు జీవనోపాధి పెరుగుతుందని తెలిపారు. ఇంకా పలు అంశాలను సీఎం జగన్మోహన్ రెడ్డి గారితో చర్చించారు. అభివృద్ధి పనులు , నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలమీద చర్చించారు. ఈ అంశాలపై సీఎం జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని మంత్రి ముత్తంశెట్టి తెలిపారు.

## డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

### - ముఖ్య అతిథిగా పాల్గొన్నా కె కె రాజు



తాటి చెట్ల పాలెం : ఇటీవల జరిగిన జివిఎంసి ఎన్నికల్లో 46 వార్డు నుండి కార్పొరేటర్ గా ఎన్నికైన కటుమూరి సతీష్ డిప్యూటీ మేయర్ గా ఎన్నిక నేపథ్యంలో బుధవారం బాలయ్య శాస్త్రి లేఔట్ లో గల సింధూర గెస్ట్ హౌస్ లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని. అలాగే ఉత్తరాంధ్ర మరింత అభివృద్ధి చెందాలని సంకల్పంతో విశాఖపట్నంను పరిపాలన రాజధాని గా ప్రకటించి మరింత అభివృద్ధికి పునాదులు వేశారని అన్నారు ఆయన చేపడుతున్న సంక్షేమ పథకాలు ఫలితంగానే గడిచిన జీవీఎంసీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక వార్డుల్లో విజయంసాధించి మేయర్ పీఠం కైవసం చేసుకున్నామని అన్నారు. అలాగే మన నియోజకవర్గం నుంచి డిప్యూటీ మేయర్ గా కటుమూరి సతీష్ ఎన్నిక కావడం మనకు ఎంతో సంతషకరమైన విషయమని అన్నారు. విశాఖ నగర అభివృద్ధిలో శక్తివంచన లేకుండా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ పరిధిలోగల కార్పొరేటర్లు తో పాటు ఉత్తర నియోజకవర్గ మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## క్షేత్రస్థాయిలో పనులు వాస్తవికంగా చేపట్టాలి

### - అధికారులతో సమీక్ష నిర్వహించిన వీఎంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వరరావు



విశాఖపట్నం : వియంఆర్డిఏ సమావేశ మందిరంలో జరిగిన సాంకేతిక విభాగం సమీక్షా సమావేశ ంలో మెట్రోపాలిటన్ కమీషనర్ పి. కోటేశ్వరరావు., మాట్లాడు తూ ప్రస్తుతం చేపట్టిన పనులను నిర్దిష్ఠ సమయ ప్రణాళిక ప్రకారం పూర్తి చేసే విధంగా, క్షేత్ర స్థాయిలో పనులు వాస్తవికతకు దగ్గరగా, పెట్టిన ఖర్చుకీ రాబడి వచ్చే విధంగా ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టాలని ఇంజనీర్లకు సూచించారు. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వనరులను పెంపొందించు కొనే దిశగా నిర్మాణం పూర్తి చేసుకున్న కమ్యూనిటీ హాల్స్, కల్యాణ మండపాలను ఆక్షన్ విధానంలో అద్దెకు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు మెట్రోపాలిటన్ కమిషనర్ మనజీర్ జీలానీ సామున్, ప్రధాన ఇంజనీర్ కే రామ్మోహన్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు, ఉమా శంకర్, సోమశేఖర్, మురళీకృష్ణ, బాచినాయుడు, మధుసూదన్ రావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com